

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సంక్షేమానికి తెలుగుదేశం పుట్టినిల్లు. పేదవర్గాల భవిష్యత్తు గ్యారంటీ కోసం విస్తృతంగా చర్చించి సూపర్ సిక్స్ ప్రణాళిక ప్రకటించాం. రానున్న ఎన్నికల కురుక్షేత్రానికి కౌంట్‌డౌన్ మొదలయింది. సర్వ శక్తులతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కదన రంగంలోకి ఉద్యమించాలి. 175 స్థానాలు గెలిచేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలి. పనిచేయలేని వారుంటే ఇప్పుడే తప్పుకోండి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER




తెలుగుదేశం తొలి ఎన్నికల ప్రణాళికలోని 6 అంశాలు

# రానున్న కురుక్షేత్రానికి బ్రహ్మాస్త్రాలు

- యుద్ధభేరి మోగించిన చంద్రబాబు
- ప్రచార రథాలు ప్రారంభం
- సంక్షేమానికి పుట్టినిల్లు టీడీపీ
- నేడు దేశమంతా అదే అజెండా
- ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం 'మహాశక్తి' - కర్షక క్షేమం కోసం 'అన్నదాత'

- వివరాలు లోపలి పేజీల్లో..

## ఇంత దారుణం జరిగితే సీఎం స్పందించరా?



- ఉప్పాలవారిపాలెంలో హత్యకు గురైన అమర్నాథ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన చంద్రబాబునాయుడు
- పార్టీ తరుపున బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందజేత
- ఎన్టీఆర్ ట్రస్టు తరపున బాధిత బాలిక దత్తత
- ఇక ఆమె బాధ్యత తనదేనన్న టీడీపీ అధినేత

6



## బాధలు పోవాలి అంటే బాబు రావాలి!

- మహిళల కష్టాలు తీర్చేందుకే మహాశక్తి పథకం
- పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని పునరుద్ధరిస్తాం
- అధునాతన టెక్నాలజీతో ఉచితంగా ఇళ్లు కట్టించి ఇస్తాం
- అకిలవలస రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్

- వివరాలు 7 పేజీలో..

## మనస్సాక్షిలేని, కరుడు గట్టిన నేరస్థుడు జగన్ రెడ్డి

- ఇంత దుర్మార్గపు పాలన రాష్ట్రంలో మున్నెన్నడూ లేదు
- ఆయనకు రెండో చాన్స్ ఇస్తే రాష్ట్రంలో ఎవరూ మిగలరు
- తండ్రిని చంపేసి అనాథనంటూ క్షమాభిక్ష కోరే నైజం ఆయనది

5



11

ఈ సారి విజయం మనదే చంద్రబాబు సీఎం కావటం ఖాయం

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

| యువగళం జైత్రయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1686.8 కి.మీ. | 19-6-2023 నడిచిన దూరం: 16.4 కి.మీ. |
| --- | --- | --- |

చైతన్యరథం

# రానున్న కురుక్షేత్రానికి బ్రహ్మాస్త్రాలు



గత నెలలో జరిగిన తెలుగుదేశం మహానాడు సందర్భంగా ఆరు అంశాలతో పార్టీ విడుదల చేసిన తొలి విడత మ్యానిఫెస్టోను 'సూపర్ సిక్స్' గా అభివర్ణించి రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో పార్టీకి ఇవి బ్రహ్మాండమైన ఆయుధాలుగా పనిచేస్తాయని తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో నేటి రాష్ట్ర పరిస్థితులు, మినీ మ్యానిఫెస్టోపై విపులంగా చర్చించి ఆయా విషయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఐదు ప్రచార రథాలను చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సూపర్ సిక్స్ ప్రకటనతో మహానాడులో తెదేపా వార్ డిక్లేర్ చేసిందని...నేటితో రానున్న కురుక్షేత్రానికి కౌంట్ డౌన్ మొదలయిందని, సర్వశక్తులతో తెదేపా నాయకులు, కార్యకర్తలు కదన రంగంలోకి ఉద్యమించాలని చంద్రబాబు కోరారు. సంక్షేమానికి తెలుగుదేశం పుట్టినిల్లని, దానికి కొనసాగింపుగా ఆయా వర్గాల భవిష్యత్తు గ్యారంటీ కోసం విస్తృతంగా చర్చించి సూపర్ సిక్స్ ప్రణాళిక ప్రకటించామని చంద్రబాబు వివరించారు. ఆడ బిడ్డల కోసం గతంలో తెలుగుదేశం చేపట్టిన పలు పథకాలు, చర్యలను వివరిస్తూ మహిళా యూనివర్సిటీ స్థాపన, ఆస్తి హక్కు, రాజకీయ, ఉద్యోగ రిజర్వేషన్లు, డ్వాక్రా సంఘాల ఏర్పాటు గురించి ప్రస్తావించారు. తద్వారా చదువులేని మహిళలు కూడా దేశానికి ఆదర్శవంతమయ్యారని అన్నారు. తన తల్లి వంటింట్లో పడిన కష్టాలను చూసి ఆ కష్టాలు ఆడబిడ్డలెవరికీ కలగకూడదని భావించి గతంలో దీపం పథకం తీసుకొచ్చానని..నేడు మహిళలు ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లుగా ఉన్నారంటే అది తెదేపా ఘనతేనని పేర్కొన్నారు. తెదేపా మినీ మ్యానిఫెస్టోలోని ఆరు పథకాలను చంద్రబాబు వివరించారు.

## శక్తి

మహిళల పట్ల తెదేపా నిబద్ధతకు కొనసాగింపుగా వారి ఆత్మగౌరవాన్ని మరింత పెంచేందుకు మహాశక్తి అనే బలమైన పథకాన్ని ప్రతిపాదించామని చంద్రబాబు తెలిపారు. చిన్న చిన్న అవసరాలకు కూడా కుటుంబంలోని మగవారిపై ఆధారపడే పరిస్థితి రాకుండా చూసి మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు 18 నుంచి 59 సంవత్సరాల వయస్సుగల మహిళలకు నెలకు రూ. 1500 చొప్పున ఇస్తామని ఆయన తెలిపారు.

మహాశక్తి

పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ. 15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఎందరు పిల్లలుంటే అందరికీ ఈ పథకం వర్తింపచేస్తామన్నారు. వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి మహిళలు తిరిగి కట్టెల పొయ్యిల వైపు మళ్లి అనారోగ్యానికి గురవుతుండటంతో దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని చెప్పారు.

ఇది మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని చంద్రబాబు వివరించారు. వీటితో పాటు జిల్లా పరిధిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, దీని వల్ల పలు రంగాల్లో ముందడుగు వేస్తున్న సోదరీ మణులకు ఎంతో ప్రయోజనం కల్గుతుందని ఆయన వివరించారు. పుట్టింటికి వెళ్లి తిరిగి రావడానికి అదే విధంగా పనికి వెళ్లి తిరిగి రావడానికి...పలు ఇతర సామాజిక, సాంస్కృతిక అవసరాలను సోదరీ మణులు నెరవేర్చుకోవడానికి ఈ ఉచిత బస్సు ప్రయాణం ఉపకరిస్తుందని ఆయన విపులీకరించారు.

(మిగతా వివరాలు 4వ పేజీలో)



చైతన్యరథం

# రానున్న కురుక్షేత్రానికి బ్రహ్మాస్త్రాలు



## యువగళం

రాష్ట్ర, దేశ ప్రగతికి ఎంతో దోహదం చేసే యువతకు అండగా ఉండేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నిరుద్యోగ భృతిని జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయటంపై చంద్రబాబు తీవ్రమైన ఆవేదనను వ్యక్తపరుస్తూ... యువత సంక్షేమం కోసం ప్రతి నెలా రూ. 3000 ఆర్థిక సాయం రానున్న తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. జగన్ రెడ్డి అరాచక విధ్వంసక చర్యలతో విచ్ఛిన్నమైన రాష్ట్ర ప్రగతిని పట్టాలెక్కించి ఐదేళ్లలో ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన వివరించారు.

## అన్నదాత

ప్రతి పౌరునికి పట్టెడన్నం పెట్టే రైతన్న పలు విధాలుగా కష్ట నష్టాలకు గురవుతున్నాడని, అలాంటి రైతన్నకు అండగా తెదేపా ప్రభుత్వం ఉంటుందన్న భరోసా కల్పిస్తూ ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామని, దీనితో రైతుకి కొంత ఉపశమనం కలుగుతుందని చంద్రబాబు వివరించారు. ప్రజల దైనందిన జీవితానికి, రాష్ట్ర ప్రగతికి కీలకమైన రైతన్నకు తెదేపా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## బీసీలకు రక్షణ

తేదేపాకి, బీసీలకు ఆది నుంచి అవినావభావ సంబంధం ఉందని, ఒకరికొకరు అండగా ఉన్నారని గుర్తు చేస్తూ బీసీల రాజకీయ, ఆర్థిక ప్రగతికి తెదేపా చేసిన కృషిని వివరించారు. తరతరాలుగా రాజకీయ నిర్లక్ష్యానికి గురైన వెనుకబడిన తరగతుల వారిలో బలమైన కొత్త నాయకత్వాన్ని సృష్టించింది తెలుగుదేశమేనని ఆ పరంపర ఇంకా కొనసాగుతోందని చంద్రబాబు వివరించారు. ఇటీవల బీసీలపై జరుగుతున్న దాడులు, అన్యాయాల నేపథ్యంలో వారి రాజకీయ సామాజిక, ఆర్థిక హక్కుల పరిరక్షణ కోసం తెదేపా ప్రభుత్వం కొత్త చట్టం తీసుకువస్తుందని ఆయన వివరించారు. నిర్దిష్టమైన విధానాలతో బీసీల సమగ్ర ఉన్నతికి ప్రణాళికలు రచిస్తామని ఆయన తెలిపారు.

## ఇంటింటికీ తాగు నీరు

ఆరోగ్యవంతమైన పౌరుడే రాష్ట్ర ఆర్థిక వికాసానికి తోడ్పడగలడు. సంపూర్ణ ఆరోగ్యానికి సురక్షిత తాగునీటి లభ్యత అతి ముఖ్యం. కలుషిత నీటితో పలు అంటు వ్యాధులు ప్రబలటం వల్ల ప్రజల ఉత్పాదక శక్తి క్షీణించటం తరచుగా చూస్తుంటాం. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ ఈ దుస్థితి కొనసాగటం శోచనీయం. ఈ నేపథ్యంలోనే ఇంటింటికీ రక్షిత మంచినీరు పథకం కింద తాగునీటి కుళాయి కనెక్షన్ కల్పిస్తామని...దీని వలన సామాన్యుని ఉత్పాదక శక్తిని పూర్తి స్థాయిలో రాష్ట్ర వికాసానికి ఉపయోగపడేలా చేస్తామని చంద్రబాబు తెలిపారు.

## పూర్ టు రిచ్
### (పేదలు ధనికులుగా...)

ఈ సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోలో ఈ అంశం తనకు అత్యంత ప్రీతిపాత్రమైనదని తెలుపుతూ దీని లక్ష్యం, సార్థక మార్గాలను చంద్రబాబు వివరించారు. గతంలో ఆర్థిక ప్రగతి రేటును పెంచి తద్వారా పలు వర్గాలకు అభివృద్ధి అవకాశాలను కల్పించి వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల్లో మార్పు తెచ్చిన వైనాన్ని గుర్తు చేస్తూ...ఆ అనుభవంతో అభివృద్ధిలో ప్రజలకు ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని కల్పించి పేదలు కూడా ధనవంతులుగా మారడానికి పటిష్టమైన చర్యలు చేపడతామని చంద్రబాబు వివరించారు. 1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో...1995లో తాను ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి చేపట్టిన సంస్కరణలలో భాగంగా 'పబ్లిక్ - ప్రైవేట్ పార్టనర్షిప్' (పీపీపీ) విధానాన్ని ప్రోత్సహించామని...ఆ అనుభవంతో 'పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్స్ పార్టనర్షిప్ (పీ-4) విధానంలో పెద్ద ఎత్తున పథకాలను చేపట్టి అందులో ముఖ్యంగా పేదలకు ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించి వారి ఆర్థిక స్థితిని గణనీయంగా పెంచి వారిని ధనికులుగా మార్చటానికి చర్యలు చేపడతానని చంద్రబాబు వివరించారు.

## సంక్షేమానికి నిధులు అడ్డంకి కాదు

తెదేపా ప్రతిపాదించిన స్థాయిలో సంక్షేమ పథకాల అమలుకు నిధుల లభ్యత ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డంకి కాదని సమగ్ర ఆలోచన చేసిన తర్వాతే సూపర్ సిక్స్ పాలసీ ప్రతిపాదించామని చంద్రబాబు తెలిపారు. 2019లో నవ్యాంధ్ర సంవత్సర ఆదాయం తెలంగాణ కంటే రూ. 2 వేల కోట్లు ఎక్కువగా ఉండేదని, ఆ పరిస్థితి జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల పూర్తిగా తారుమారై ఇప్పుడు తెలంగాణ ఆదాయం మనకంటే సంవత్సరానికి రూ. 40 వేల కోట్లు ఎక్కువగా ఉందని వివరిస్తూ ఈ వ్యత్యాసాన్ని తగు చర్యల ద్వారా పూడ్చుకుంటే నిధుల ఇబ్బంది ఉండదన్నారు. దీంతో పాటు భారీ స్థాయిలో జరుగుతున్న అవినీతిని, సహజ వనరుల దోపిడీని అరికట్టడం ద్వారా, పన్నుల హేతుబద్ధీకరణ, పెట్టుబడుల పెంపు, సుపరిపాలన, పేదల ఆదాయం పెంచటం వంటి పలు చర్యల ద్వారా సంక్షేమానిక అవసరమైన నిధుల సమీకరించ వచ్చని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ధరలు పెరిగి ఆదాయం తగ్గడంపై తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసిన చంద్రబాబు ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి రానున్న తెలుగుదేశం ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా...గత నాలుగేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వం 7 సార్లు విద్యుత్ ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరచటంపై తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తూ రానున్న తెదేపా ప్రభుత్వం ఒక సమగ్రమైన నూతన విద్యుత్ విధానాన్ని తీసుకొచ్చి తగు చర్యలు ద్వారా విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి కరెంట్ ధరలను కట్టడి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామమని, కౌరవులని వధించి రాష్ట్ర శాసనసభను గౌరవ సభగా మార్చటం ప్రతి తెలుగుదేశం నాయకుడు, కార్యకర్త బాధ్యత అన్నారు. ఎంతో ప్రభావవంతమైన సూపర్ సిక్స్ ప్రణాళికను నేడు ప్రారంభించిన 5 ప్రచార రథాల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని....ఇందులో ఎలాంటి అలసత్వానికి తావులేదని చంద్రబాబు స్పష్టం చేశారున. ఒక అనుభవశీలుడు, సమర్థుడైన ముఖ్యమంత్రి సంక్షోభంలో కూరుకుపోయిన నవ్యాంధ్రను ఏ విధంగా పునర్నించగలడో తాము చేసి చూపిస్తామని చంద్రబాబు చెప్పారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ లు, పరిశీలకులు, ఇతర నాయకులు ఈ విస్తృత సమావేశంలో పాల్గొన్నారు.



చైతన్యరథం

# మనసాక్షిలేని, కరుడు గట్టిన నేరస్థుడు జగన్‌రెడ్డి



- ఇంత దుర్మార్గపు పాలన రాష్ట్రంలో మున్నెన్నడూ లేదు
- ఆయనకు రెండో చాన్స్ ఇస్తే రాష్ట్రంలో ఎవరూ మిగలరు
- తండ్రిని చంపేసి అనాధనంటూ క్షమాభిక్ష కోరే నైజం ఆయనది

మనస్సాక్షిలేని, కరుడు గట్టిన నేరస్థుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. మహానాడులో ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టో "భవిష్యత్‌కు గ్యారెంటీ"పై బస్సు యాత్ర, ప్రచార కార్యక్రమాలపై ప్రధానంగా చర్చ జరిగింది.

ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. మనస్సాక్షి లేని సైకో జగన్ రెడ్డి నాలుగేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఇంతటి అవినీతి, నేరమయ పాలన నా రాజకీయ జీవితంలో చూడలేదు. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ఇప్పటికే ప్రజల్లోకి తీసుకెళ్లాం. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నాయకులుగా మన బాధ్యత. ఆవిర్భావం నుంచి టీడీపీ కార్యకర్త ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటున్నాడు. నేడు తెలంగాణతో పోలిస్తే మన రాష్ట్రంలో భూముల ధరలు దారుణంగా పతనం కావడానికి జగన్ రెడ్డి కారణం కాదా? రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి దోచుకుతింటున్నారు. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టించి అవినీతికి పాల్పడుతున్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఎవరూ స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు చేస్తున్నారు. మహిళలు ప్రజా సమస్యలపై మాట్లాడితే వ్యక్తిగత విమర్శలకూ వెనకాడటంలేదు. మద్యపాన నిషేధం పేరుతో మాయమాటలు చెప్పి జే బ్రాండ్స్ తెచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గుడివాడలో టిడ్కో ఇళ్లు తానే కట్టించానని జగన్‌రెడ్డి వచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. నివాస యోగ్యమైన ఇళ్లను నేను కట్టిస్తే జగన్ రెడ్డి సెంటు భూమిలో ఇల్లు పేరుతో మోసం చేస్తున్నాడు. గంజాయి పెరిగిపోయిందని ఢిల్లీకి వెళ్లి మనం చెబితే మన కార్యాలయంపై దాడి చేశారు. ప్రతిపక్ష కార్యాలయాలు, అధ్యక్షుడిపై దాడులు చేస్తే భయపడతారని భావించారు. టీడీపీ ఇలాంటి వాళ్లను ఎంతో మందిని చూసింది. అక్కను ఏడిపిస్తున్నారని ప్రశ్నించినందుకు గంజాయి తాగిన వెధవలు నోట్లో గుడ్డలు కుక్కి అమాయక బాలుడ్ని పెట్రోల్ పోసి తగలబెట్టేశారు. అలాంటి గంజాయి బ్యాచ్‌ను పెంచి పోషించింది ఈ జగన్ రెడ్డి కాదా? జగన్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా చేసే అర్హత ఉందా? రాష్ట్రంలో ఎక్కడ చూసిన బ్లేడ్ బ్యాచ్, గన్ కల్చర్ దుండగులు చెలరేగిపోతున్నారు. రూ.40వేల కోట్ల ఆస్తులను గన్ చూపించి బెదిరించి లాక్కున్నారు. విశాఖలో వైసీపీ ఎంపీ కుటుంబాన్ని ఇంట్లో గృహ నిర్బంధం చేసి డబ్బులు ఇవ్వమని గంజాయి తాగుతూ హింసించారని ఎంపీ కొడుకు స్వయంగా చెప్పారు. వైజాగ్ లో గంజాయి బ్యాచ్ ఆగడాలు తట్టుకోలేక ఆ ఎంపీ హైదరాబాద్ కు వెళ్లిపోతున్నారంటే జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని చంద్రబాబు ప్రశ్నించారు.

## తప్పుడు విధానాలే జగన్ పాలిట శాపాలు

జగన్‌రెడ్డి చేసిన తప్పుడు విధానాలే ఆయన పాలిట శాపాలుగా మారతాయి. సత్యసాయి జిల్లాలో రూ.12 కోట్ల ఆస్తి బలవంతంగా కబ్జా చేసి రాయించుకుంటే ఎవరూ సాయం చేయక బాధితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మచిలీపట్నంలో ఆపుల సతీష్ అనే వైకాపా నాయకుడు అమ్మాయికి మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేశాడు. ఊరుకో వైసీపీ సైకో తయారయ్యాడు. అందుకే మనం ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చాం. రాష్ట్రంలో భయంకరమైన సంఘటనలు రాబోతున్నాయని నేను ఏనాడో చెప్పాను. జగన్ రెడ్డి అవినీతిపై ప్రశ్నించిన మీడియాపై అక్రమ కేసులు పెట్టారు. తనను విమర్శిస్తే జగన్ రెడ్డి అరాచకం సృష్టిస్తున్నారు. బాధితుల్ని బెదిరించే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. అవినీతి పరుడు, నేరస్తుడి చేతికి అధికారం ఇవ్వడం సమాజానికి శాపంలా మారింది. రాష్ట్రాన్ని, మన భవిష్యత్‌ను కాపాడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తా తీసుకోవాలి. నిస్సహాయులుగా ఉన్న ప్రజలకు శక్తి అందించేలా తెలుగుదేశం పార్టీ ఉండాలి. ప్రభుత్వ అరాచకాన్ని ప్రశ్నించే మీడియాను అడ్డుకునేందుకు ఏకంగా జీవో తెచ్చారు. ప్రతి ఒక్కరినీ బ్లాక్ మెయిల్ చేసి లొంగదీసుకునే కుట్ర చేస్తున్నారు. తప్పుని తప్పు అని ప్రశ్నిస్తే పేటీఎం బ్యాచ్ అడ్డగోలుగా మీదపడిపోతోంది. శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా టీడీపీ కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టారు. ప్రజల కోసం తెగించిపోరాడుతున్న ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకూ రుణపడి ఉంటాను. ఇసుక, మద్యం, భూముల్లో అక్రమాలకు పాల్పడుతున్నారు. చరిత్ర చూడని స్థాయిలో జగన్ రెడ్డి హయాంలో అక్రమాలు తెరపైకి తెచ్చారు. ఎక్కడ ఎలాంటి మైనింగ్ చేయాలన్నా.. రేట్ కట్టి దోచుకుంటున్నారు. మైనింగ్ సెస్ కలెక్ట్ చేసేందుకు జిల్లాకో వైసీపీ బ్యాచ్ ను ఏర్పాటు చేశారు. కిరాణా కొట్టు, పానీ పూరీ బండిలో సైతం డిజిటల్ పేమెంట్స్ ఉన్నాయి. కానీ ప్రభుత్వం నడుపుతున్న మద్యం షాపుల్లో ఎందుకు లేవో సమాధానం చెప్పాలి. డిజిటల్ పేమెంట్లు చేస్తే లెక్కలు బయటికొస్తాయనే భయంతోనే క్యాష్ పేమెంట్లు మాత్రమే అనుమతిస్తున్నారు. రాష్ట్రం ఉత్తర కొరియా దేశంలా తయారైంది. దేశంలో నంబర్ 1 డ్రగ్ రాష్ట్రంగా ఏపీ తయారైంది. ప్రభుత్వమే విచ్చలవిడిగా డ్రగ్స్ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తోంది.

## 175 సీట్లలో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించాలి

ప్రజాచైతన్యంతో ఎంతటి నియంతనైనా ఎదుర్కోవచ్చు. అదే చైతన్యంతో జగన్ రెడ్డి ఎదుర్కోవాలి. 175 సీట్లలో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించాలి. కుప్పంలో లక్ష మెజారిటీ గెలుపే లక్ష్యం. ప్రజా చైతన్యంతో ఊహించని ఫలితాలు సాధించవచ్చు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొంతమంది పోటీ వద్దన్నారు. కానీ పోటీ చేసి బంఫర్ ఫలితాలు సాధించాం. పులివెందుల ఎమ్మెల్సీ గెలిచాం. ఎమ్మెల్యే స్థానం కూడా గెలవాలి. పంచుమర్తి అనురాధ రెండుసార్లు అవకాశం కోల్పోయారని ఈసారి అవకాశం ఇచ్చాం. ఈ విజయం సాధించకపోతే రాబోయే ఎమ్మెల్సీ స్థానాలకు ఆమెకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని కూడా చెప్పాం. కాణీ ఖర్చు లేకుండా అనురాధను గెలిపించారు. అది తెలుగుదేశం పార్టీ సత్తా. అభ్యర్థులకు అద్భుతమైన ఆయుధాలు అందజేస్తున్నాం. ఆ ఆయుధాలతో ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో కౌరవుల వధ చేయాలి. కౌరవ సభను గౌరవ సభగా మార్చాలి. రాష్ట్రం కోసం ఈ యుద్ధానికి ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు. తండ్రిని చంపేసి, తండ్రి లేని బిడ్డను నాకు క్షమాబిక్ష పెట్టమని జడ్జిని వేడుకునే క్రూరమైన నేరస్తుడు జగన్ రెడ్డి అని చంద్రబాబు అన్నారు. చేతగానివాళ్లే వ్యక్తిగత విమర్శలు చేస్తారు. నా వయసు గురించి మాట్లాడుతున్నారు. నేను చేసే పనిలో 20 శాతం కూడా జగన్ రెడ్డి చేయలేడు. రాత్రి అయితే పబ్జీ ఆడుకునే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి. ఆయననేమి ఈ రాష్ట్రాన్ని ఉద్ధరిస్తారు? పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ప్రజాసమస్యలపై అధ్యయనం చేసి పార్టీకి రిపోర్టు ఇవ్వాలి. దాన్ని బట్టి పార్టీ మేనిఫెస్టో తయారుచేస్తాం. రాబోయే ఏడు నెలలు చాలా కీలమైనవి. నేతలందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలి. 175 కి 175 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చూపెడతాం. రాష్ట్రం కోసం, రాబోయే తరాల మహత్తర భవిష్యత్తు కోసం మనమందరం పనిచేయాలని చంద్రబాబు అన్నారు.

## వెంకన్న పవిత్రతనూ మంటగలుపుతున్నారు

వెంకటేశ్వర స్వామి పవిత్రతను కూడా దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో శ్రీ వాణీ దర్శనం టికెట్లు కూడా క్యాష్ రూపంలోనే కలెక్ట్ చేస్తున్నారు. శ్రీవాణీ ట్రస్ట్ ఎవరు నడుపుతున్నారు, ఆ డబ్బు ఎటుపోతోందని ప్రశ్నించారు? నీచ రాజకీయాలకు దేవుణ్ణి కూడా వాడుకుంటున్నారు. వెంకన్నకు అపచారం తలపెట్టే వారికి శిక్ష తప్పదని గుర్తుంచుకోవాలి.



చైతన్యరథం

# ఇంత దారుణం జరిగితే సీఎం స్పందించరా?



- ఉప్పాలవారిపాలెంలో హత్యకు గురైన అమర్నాథ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన చంద్రబాబునాయుడు
- పార్టీ తరుపున బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందజేత
- ఎన్టీఆర్ ట్రస్టు తరపున బాధిత బాలిక దత్తత
- ఇక ఆమె బాధ్యత తనదేనన్న టీడీపీ అధినేత

తన అక్కను ఎందుకు వేధించారని ప్రశ్నించినందుకు అమర్నాథ్ అనే పదో తరగతి విద్యార్థిని అతి కిరాతంగా పెట్రోల్ పోసి సజీవ దహనం చేస్తే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిలో కనీస స్పందన లేదని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెంలో హత్యకు గురైన పదో తరగతి విద్యార్థి అమర్నాథ్ కుటుంబ సభ్యుల్ని సోమవారం చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ ఘటన జరిగిన 7 గంటల తర్వాత మీడియాలో వచ్చిన వార్తలు చూసి పోలీసులు అప్పుడు స్పందించారన్నారు. బాధిత కుటుంబం స్థానిక సీఐకి ఫిర్యాదు చేస్తే వెంటనే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఘటన తర్వాత నిందితులు నేరుగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఎదురు కేసు పెట్టేందుకు ప్రయత్నించారు. తనను చంపిన వారి పేర్లు చనిపోయే ముందు అమర్నాథ్ స్పష్టంగా చెప్పాడు. అక్కను కాపాడుకోబోయి తమ్ముడు సజీవ దహనమయ్యాడు. ఇంత ఘోరం జరిగితే సీఎం ఎందుకు రాలేదు? బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా? సీఎంకీ ఆడబిడ్డలున్నారు... ఇలాంటి పరిస్థితి వాళ్లకె దురైతే బాధుండదా అన్నారు. బీసీ బిడ్డకు జరిగిన అన్యాయాన్ని పట్టించుకోరా.. ఎంపీ వచ్చి లక్ష రూపాయిలు ఇచ్చి కేసు పెట్టొద్దు. ఆయా ఉద్యోగం ఇస్తామని చెబుతారా.. వైసీపీ ఎంపీ, మంత్రుల ఇంట్లో వాళ్లకు ఇలా జరిగితే ఊరుకుంటారా అని నిలదీశారు. ఆడబిడ్డలకు అండగా ఉంటే.. కుల రాజకీయం చేస్తు న్నానంటారా? అంటే ఆడబిడ్డలు అన్యాయానికి గురవుతుంటే చూస్తూ ఊరుకోవాలా? రేపల్లె టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ బాధిత కుటుంబానికి అండగా నిలబడకపోతే ఆ కుటుంబానికి న్యాయం జరిగేదా అని ప్రశ్నించారు. పార్టీ తరపున బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించా మన్నారు. గంజాయి మాఫియా విచ్చలవిడిగా చెలరేగి పోవటం వల్లే రాష్ట్రంలో ఈ దుస్థితి వచ్చిందన్నారు. గంజాయిని అరికట్టమని మేం చెబితే...టీడీపీ కార్యాల యంపై దాడి చేశారు. అంటే నేను కూడా రౌడీలకు భయపడాలా అన్నారు. నన్ను చంపినా పర్వాలేదు. నేను పారిపోను అని నాడే చెప్పాను. రాష్ట్రంలోని మహిళలకు భరోసా ఇవ్వడానికి నేను ఇక్కడికి వచ్చాను. సీఎం ఇంటికి కూతవేటు దూరంలో ఎస్సీ యువతిపై సామూహిక అత్యాచారం చేస్తే.. ముఖ్యమంత్రి కనీసం స్పందించడు. టీడీపీ హయాంలో ముస్లిం మైనార్టీ బాలికలపై అత్యాచారం జరిగితే కఠినంగా వ్యవహరించాం. మళ్ళీ ఇలాంటి ఘటన జరగకుండా నిందితులకి కఠిన శిక్ష వేయాలి. రాష్ట్రం రావణ కాష్టంలా తయారైంది. ఆడబిడ్డలకు రక్షణ లేదు. ప్రజల ఆస్తులకు రక్షణ లేదని మండిపడ్డారు.

## ఎన్టీఆర్ ట్రస్టు తరపున బాధిత బాలిక దత్తత

హత్యకు గురైన బాలుడు అమర్నాథ్ సోదరిని ఎన్టీఆర్ ట్రస్టు తరపున దత్తత తీసుకుంటున్నామని చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఆయా ఉద్యోగం చేసుకుంటావా..చదువుకుని గొప్ప స్థాయిలో ఉండి నీ తమ్ముడిని చంపిన వారి పై పగతీర్చుకుంటావా అని బాధిత బాలికను అడిగితే... గొప్పగా చదువుకుని ఇలాంటి దుర్మార్గులను సమాజం నుంచి తరిమికొడాతానని ఆ బాలిక చెప్పిందన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు తరపున ఆ అమ్మాయిని దత్తత తీసుకుంటున్నాం. ఇక నుంచి ఆ బిడ్డకు నేను అండగా ఉంటా ఖబడ్దార్... వైసీపీ కార్యకర్తలు... ఆడబిడ్డలకు రక్షణ కల్పించే బాధ్యత ఒక అన్నగా నేను తీసుకుంటా

జేసీ రెడ్డి అనే వైసీపీ నాయకుడు... అది మా ప్రభుత్వం నిందితులకు అండగా ఉంటావని అన్నాడంట.

రేపు ప్రభుత్వం మారితే..మీరు ఈ భూమ్మీదే తిరగాలి ఖబడ్దార్ అని చంద్రబాబు హెచ్చరించారు. విశాఖలో ఎంపీ భార్య, కుమారుడిని కిడ్నాప్ చేశారు. అధికార పార్టీ ఎంపీ కుటుంబానికే రక్షణ లేదంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిస్థితి చూస్తుంటే పోలీసు వ్యవస్థకి సిగ్గనిపించటం లేదా అన్నారు.అనంతపురం జిల్లాలో వైసీపీ నేత ఒకరి ఆస్తి కబ్జా చేస్తే..బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అమలాపురంలో మున్సిపల్ చైర్మన్‌పై సాక్ష్యాత్తు మంత్రి ముందే దౌర్జన్యం చేశారంటే రాష్ట్రంలో పరిస్థితి ఏ విధంగా అర్థమవుతోందన్నారు. మచిలీపట్నంలో డిగ్రీ విద్యార్థినికి గంజాయి, డ్రగ్స్ ఇచ్చి వైసీపీ కార్యకర్త అత్యాచారం చేశాడు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టి మహిళలకు రక్షణ కల్పించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి కూకటి వేళ్లతో సహా పెకిలించి బంగాళాఖాతంలో పడేయాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.









చైతన్యరథం

# బాధలు పోవాలి అంటే బాబు రావాలి!











**మహిళల కష్టాలు తీర్చేందుకే మహాశక్తి పథకం**
**పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని పునరుద్ధరిస్తాం**
**అధునాతన టెక్నాలజీతో ఉచితంగా ఇళ్లు కట్టించి ఇస్తాం**
**ఆకిలవలస రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్**

వెంకటగిరి: రాష్ట్రంలో జగన్ అరాచకపాలనలో బాధితులుగా మారిన కోట్లాదిప్రజల బాధలు పోవాలంటే బాబు రావాల్సిందేనని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గం ఆకిలవలస గ్రామంలో మాతమ్మ  గుడిలో ప్రత్యేక పూజలు చేసిన యువనేత అనంతరం దళితవాడలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ మాయలో పడి పాలిచ్చే ఆవుని వద్దని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. రూ.200 పెన్షన్ ని రూ.2000 వేలు చేసిన ఘనత చంద్రబాబు గారిది. ఇప్పుడు జగన్ రూ.750 పెంచడానికి నాలుగేళ్లు పట్టింది.  రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల పెన్షన్లు కట్ చేసాడు. మరో 6 లక్షల పెన్షన్లు కట్ చెయ్యడానికి జగన్ ప్లాన్ చేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తీసేసిన 6 లక్షల పెన్షన్లు మళ్ళీ ఇస్తాం. ఎన్నికల ముందు అమ్మ ఒడి ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇస్తానని జగన్ మోసం చేసాడు. పేదల ఇళ్లల్లో ఒక బిడ్డే చదవాలి అని జగన్ అనడం దుర్మార్గం. అందుకే టీడీపీ తల్లికి వందనం పేరుతో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇవ్వాలి అని నిర్ణయం తీసుకున్నాం. ముగ్గురు బిడ్డలు ఉంటే రూ.45 వేలు అందిస్తాం. విద్యా దీవెన, వసతి దీవెన చెత్త కార్యక్రమాలు. దీని వలన తల్లిదండ్రులు, విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు వేసి డైరెక్ట్ గా ఫీజులు కాలేజీకి వెల్లిస్తాం.

## పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తాం!

పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏపి నంబర్ 1. పెట్రోల్, డీజిల్ పై విపరీతంగా పన్ను వేసి ప్రజల్ని బాదేస్తున్నాడు. జగన్ పాలనలో ఆటో డ్రైవర్లను విపరీతంగా వేధిస్తున్నారు. పన్నులు విపరీతంగా పెంచేశారు. ఫైన్లు వేసి వేధిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్, డీజిల్ పై పన్ను తగ్గిస్తాం. ఆటో డ్రైవర్లపై వేధింపులు లేకుండా చేస్తాం. మీ పై వేసిన పన్నులు తగ్గిస్తాం. ఓటీఎస్ పెద్ద మోసం. ప్రజల దగ్గర డబ్బులు కొట్టేసి పనికిరాని పట్టాలు చేతిలో పెట్టాడు. ఆ పట్టాలు తీసుకెళ్తే బ్యాంకులు వాలుక గీసుకోవడానికి కూడా పనికి రావడం లేదు. మీరు ఎవ్వరూ ఓటీఎస్ లో డబ్బులు కట్టోద్దు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇళ్ళ పట్టాలు ఇస్తాం. జాబ్ క్యాలెండర్ ద్వారా 2.30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని జగన్ హామీ ఇచ్చి మోసం చేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ భృతి రూ.3 వేలు అందిస్తాం.

## ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందిస్తాం!

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. ప్రస్తుతానికి గ్రామంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. గ్రామంలో స్కూల్ భవనం పరిస్థితి అధ్వానంగా ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 నెలల్లోనే స్కూల్ కి కొత్త భవనం కట్టిస్తాం. జగన్ ప్రతి పేద వాడికి ఇళ్లు కట్టించి ఇస్తానని మోసం చేసాడు. ఇప్పుడు మాట మార్చి ఇళ్లు కట్టకపోతే పట్టాలు వెనక్కి తీసుకుంటున్నాడు.  మూడు లక్షల పట్టాలు వెనక్కి తీసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా పక్కా ఇల్లు కట్టించి ఇస్తాం. గ్రామంలో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజ్ ఏర్పాటు చేస్తాం. అన్న క్యాంటీన్, చంద్రన్న భీమా, పండుగ కానుకలు, పసుపు కుంకుమ ఇచ్చింది టీడీపీ. అనేక సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసింది జగన్.

### సీనియర్ నేత కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ...

టీడీపీ హయంలోనే ఎస్సీలకు న్యాయం జరిగింది. ఎస్సీల కోసం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలను జగన్ రద్దు చేసాడు. వైసిపి పాలనలో సంక్షేమ హాస్టళ్ల లో పరిస్థితి దారుణంగా తయారైంది. అందరి సమస్యలు పరిష్కారం కావాలంటే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

### అకిలవలస గ్రామస్తులు మాట్లాడుతూ...

ఆకిలవలస గ్రామదళితవాడలో  నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పలువురు తమ బాధలను తెలియజేస్తూ.. జగన్ పాలనలో ఎస్సీ కాలనీలో పెన్షన్లు కట్ చేస్తున్నారు.జగన్ ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మ ఒడి ఇస్తానని మోసం చేశాడు.జగన్ ప్రభుత్వం పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేసింది.జగన్ పాలనలో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రూ.10 వేలు వేసి మా దగ్గర రూ.50 వేలు దోచేస్తున్నాడు.ఓటిఎస్ పేరుతో రూ.10 వేలు కట్టించుకొని జగన్ ప్రభుత్వం మోసం చేసింది.జాబ్ క్యాలెండర్ ఇస్తానని జగన్ మోసం చేసాడు.గ్రామంలో స్కూల్ పడిపోయే స్థితిలో ఉంది. నాడు - నేడు అనడం తప్ప మా ఊర్లో స్కూల్ బాగుచెయ్యలేదు. గ్రామంలో ఫ్లోరైడ్ సమస్య ఉంది. మాకు సురక్షిత తాగునీరు అందించాలి.గ్రామంలో సి సి రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ బాలేదు.ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు లేవు, కనీసం ఎమర్జెన్సీ లో అంబులెన్స్ కూడా రావడం లేదు.

## మహిళలను ఆదుకునేందుకే మహిళాశక్తి!

నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కరెంట్ బిల్లులు విపరీతంగా పెరిగిపోయాయి. ఆర్టీసి ఛార్జీలు మూడు సార్లు పెంచారు. గ్యాస్ ధర విపరీతంగా పెరిగిపోయింది. అందుకే మహిళల కోసం మహిళా శక్తి పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. ఆడ బిడ్డ నిధి కింద 18 ఏళ్లు దాటిన అందరికీ నెలకి రూ.1500 ఇస్తాం. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నులు తగ్గించి నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం. జగన్ గడప గడప కు డాక్టర్ అంటూ డ్రామా చేసాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో కావాల్సిన సిబ్బంది లేరు. కనీసం దూది, మందులు కొనే దిక్కు లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పిస్తాం.



చైతన్యరథం



## వెంకటగిరి నియోజకవర్గంలో...

# హోరెత్తిన యువగళం!

### గ్రామగ్రామాన వినతుల వెల్లువ... అకిలవలసలో రచ్చబండ!

### దారిపొడవునా యువనేతకు ఆత్మీయ స్వాగతం











వెంకటగిరి: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 131వరోజు వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో హెూరెత్తింది. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు అడుగడుగునా యువనేతకు ఆత్మీయస్వాగతం పలుకుతూ తమ సమస్యలు చెప్పుకున్నారు. యువనేత మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని చెప్పి ముందుకు సాగారు. మహిళలు, యువకులు, వృద్ధులు, రైతులు యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. అకిలవలస గ్రామంలోఆకిలవలస గ్రామంలోని మాతమ్మ గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న లోకేష్, అనంతరం గ్రామ దళితవాడలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నారు. అకిలవలస గ్రామంలో తాగునీటి కొరత కారణంగా కిడ్నీవ్యాధుల పాలవుతున్నామని స్థానికులు చెప్పగా, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇక్కడ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. అకిలవలసలో ఒక రైతు పొలంలో గత ప్రభుత్వం ఎన్టీఆర్ జలసిరి పథకం కింద ఏర్పాటుచేసిన సోలార్ పంప్ సెట్ వద్ద సెల్ దిగిన లోకేష్, పథకం కొనసాగింపులో జగన్ ప్రభుత్వ వైఫల్యంపై విరుచుకుపడ్డారు. పెనుబర్తి క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఓబులాయపల్లి, ఆకిలవలస, గుండువోలు, ఏపూరు, వెలుగోను జంక్షన్ మీదుగా రాపూరు క్యాంప్ సైట్ కు చేరుకుంది. 131వరోజు యువనేత లోకేష్ 16.4 కి.మీ దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1686.7 కి.మీ. మేర పూర్తయింది.





## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### ఇంటి స్థలాలివ్వకుండా మంత్రి అడ్డుకుంటున్నారు!

కండలేరు జలాశయంలో భాగంగా మా గ్రామం ముంపు ప్రాంతంలో ఉంది. గ్రామంలో సరైన వసతులు కూడా లేవు. గ్రామంలో 300 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. టీడీపీ హయాంలో చాటగొట్లలో భూమి కొని లే అవుట్లు వేశారు. కానీ ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రభుత్వం మాకు ఇవ్వలేదు. కనీసం వైసీపీ ప్రభుత్వం వచ్చాకైనా ఇస్తుందనుకుంటే మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పట్టాలివ్వకుండా అడ్డుకుంటున్నారు. పట్టాలిస్తే గ్రామాన్ని వదిలివెళ్తాం. మాకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా చేస్తే మంత్రికి ఏమొస్తుందో అర్థం కావడం లేదు.

- పంతగిరి సుబ్రహ్మణ్యం, రేగడపల్లి.

### నిమ్మచెట్ల మునకతో రూ.50 లక్షల నష్టం

కండలేరు జలాశయం ముంపు కింద మా గ్రామం ఉంది. నాకు 10 ఎకరాల నిమ్మతోట ఉంది. యేటా రూ.4 లక్షల ఆదాయం వచ్చేది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టులో నీరు పూర్తి స్థాయిలో నింపడం వల్ల 10 ఎకరాల నిమ్మపొలం మునిగిపోయింది. నెలల తరబడి చెట్లు నీళ్లలో ఉండటంతో చెట్లన్నీ చనిపోయాయి. నీళ్లు పూర్తి స్థాయిలో నింపుతామని కనీసం అధికారులు కూడా సమాచారం ఇవ్వలేదు. ముందస్తు సమాచారం ఇచ్చి ఉంటే నిమ్మకాయలు కోసుకునే వాళ్లం. చెట్లు చనిపోవడం, కాపు నీటి పాలు అవ్వడం వల్ల రూ.50 లక్షల నష్టం వాటిల్లింది.

- ఉద్దినేని పెంచలనాయుడు, రేగడపల్లి.

# నేరస్థుడి పాలన నేరమయం!

పుట్టిన ప్రతి మనిషికి ఈ భూమి పై జీవించేందుకు అపరిమితమైన స్వేచ్ఛ ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్ లో జగన్మోహన్ రెడ్డి పరిపాలన లోజీవించే స్వేచ్ఛ లేదు. మనిషిని మనిషిగా బతకనీయని వ్యవస్థ లేదా ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగన్ ప్రభుత్వమే. నేరస్థుడు రాజ్యంలో నేరము - రాజ్యం చెట్టపట్టాల్ వేసుకుని తిరుగుతూ ప్రజాస్వామ్యాన్ని పాతాళంలో పాతరేస్తున్నాయి.పౌర హక్కులు,సత్యం, స్వేచ్ఛ,శాంతి సమాధి అవుతున్నాయి. ఇలాంటి ఫాసిస్టు,దుర్మార్గపు పాలన ఎన్నడూ చూడలేదని పలువురి రాజకీయ పరిశీలకుల అభిప్రాయం కూడా. మంత్రులు, శాసనసభ్యులు అత్యధిక భాగం నేరస్తులుగా వున్నవిషయం తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ లో నిత్యం జరుగుతున్న నరమేధం వర్ణించలేనిది.కరడుగట్టిన నేరస్థులు, హంతకులు జగన్ రెడ్డి అండతో బోర విరుచుని యథేచ్ఛగా తిరుగుతున్నారు.విలువైన ఖనిజ సంపద దోపిడీ. గంజాయి,డ్రగ్స్, అక్రమ రవాణా మాఫియా, అత్యాచారాలు, అఘాయిత్యాలు,హత్యల వంటి నేరాలతో సంభందం వున్న సమాంతర చీకటి రాజ్యాన్ని నడుపుతున్న వారి జోలికి మాత్రం పోలీసు వ్యవస్థ పోదు. చట్టాలు పోవు. నిరుపయోగంగా, నిస్సారంగా, చేష్టలుడిగి సలాంలు కొడుతున్నారు .కానీ, ప్రతిపక్షాలు,రైతులు, ప్రజా ఉద్యమ నేతలను, అమాయకపు ప్రజలను మాత్రం నిర్బంధించి బలి తీసుకోవడంలో ముందుంటున్నారు పోలీసులు.ఫాసిస్టు పాలనలో ఫాసిజం పడగ విప్పి బుస్సలు కొడుతూ పౌరుల స్వేచ్ఛను, హక్కులను కబళిస్తున్నాయి.పైకి ఎన్ని మాటలైనా తియ్యంగా చెప్పవచ్చు.రాజ్యాంగం అన్నా,పౌరహక్కులన్నా గౌరవం లేని జగన్ రెడ్డి ఇలాంటి దుర్మార్గాలకు వడిగడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో అత్యధికంగా మానవహక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రజాస్వామ్యం,రాజ్యాంగం,మానవీయ విలువలు మంట కలిసిపోతున్నాయి. ఆఫ్ఘనిస్థాన్‌లో అత్యంత కిరాతకంగా ,ఆటవిక, అరాచక రాజ్యాన్ని ఏలుతున్న తాలిబన్ల పరిపాలనకు, ఆంధ్రప్రదేశ్ లో జగన్ రెడ్డి పాలనకు ఎటువంటి తేడాలేదు. జగన్ రెడ్డి పెంపుడు పోలీసులు ఆటవికానికి,అరాచకానికి నిర్లజ్జగా సహకరిస్తున్నారు. జనం సొమ్ము జీతాలుగా తీసుకొంటూ ప్రజా రక్షకులుగా పనిచేయాల్సిన పోలీసులు జగన్ రాక్షస రాజకీయాలకు రక్షణ గా నిలుస్తున్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలే దౌర్జన్యాలకు, భౌతికదాడులకు, హత్యలకు తెగబడుతున్నారు. దళితులు మహిళలు, చిన్నారులు, దళితులు, రైతులు, ఉద్యోగులు ఎవరినీ వదలి పెట్టడం లేదు. తమకు ఎదురు రావడమే మహాపాపం అన్న విధంగా పేట్రేగిపోతున్నారు. ప్రతిపక్ష నేతల,కార్యకర్తలపై భౌతిక దాడులు నిత్యకృత్యం అయ్యాయి. ఎన్ని అరాచకాలు, అఘాయిత్యాలు, హత్యాచారాలు, హత్యలు, భూ కబ్జాలు జరుగుతున్నా సీఎం జగన్ నోరుమెదపడం లేదు. జగన్ రెడ్డి చోద్యం చూస్తుంటే, వైసీపీ నాయకులు రాష్ట్రం మీద పడి అరాచకానికి,హత్యలకు తెగపడుతున్నారు. ఎస్సీ,ఎస్టీ లపై దాడులను ఉపేక్షించేది లేదని గతం లో జగన్ అద్భుతంగా చెప్పారు.కాని వైసిపి కార్యకర్తలు, నాయకులే దళితులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నా, దళితులను చంపేసి డోర్ డెలివరీ చేస్తున్నా జగన్ స్పందించిన దాఖలాలు లేవు.జగన్ పాలనలో దళితుల హత్యలు పెరుగుపొయ్యాయి. ఎస్సీ,ఎస్టీల పై 500 వరకు దాడులు,సామాజిక బహిష్కరణలు జరిగితే ఆ కేసులను పోలీసులే నీరుకార్చినట్లు కథనాలు వచ్చాయి. సోషల్ మీడియా ద్వారా అయినా విపక్ష నేతలు కానీ, సామాన్యులు కానీ ప్రశ్నిస్తే సీఐడీ లేదా పోలీసులు కేసులు పెట్టి నరకం చూపిస్తారు. ఎవరైనా ప్రభుత్వ తప్పులు ఎత్తిచూపినా, ప్రశ్నించినా, గట్టిగా నిలదీసినా వైసీపీ నేతలు భరించలేకపోతున్నారు.

భౌతికదాడులు చేయడంతో పాటు ఏకంగా హత్యలు చేసిన సంఘటనలు ఉన్నాయి.కన్నుపడిందంటే భూములు, గనులు, ఆస్తులు వైసిపి నాయకులు దౌర్జన్యంగా స్వాధీనం కావాల్సిందే. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీసే ప్రతిపక్షం, సామాన్య ప్రజలపై వైసీపీ మూకలు హత్యలు, దాడులు, అక్రమ కేసులు, వేధింపులకు పాల్పడుతోంది.నాలుగేళ్లలో 74 మంది టీడీపీ కార్యకర్తలను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. వేలాది మంది నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారు.105 మందికి పైగా టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై సీఐడీ పోలీసులు 155 అక్రమ కేసులు నమోదు చేసి, కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారు.అధికార పార్టీ ఎంపి కుటుంబాన్ని కిడ్నాప్ చేసిన రక్షణ లేదు. తన సోదరిని ఎందుకు వేదిస్తున్నారని ప్రశ్నించినందుకు 10 వతరగతి విద్యార్థిని పట్టపగలు పెట్రోలు పోసి తగులబెట్టారు.సిఎం ఇంటికి కూత వేటు దూరంలో ఒక దళిత మహిళను అత్యాచారం చేసి హత్య చేసి చంపేసారు.నెల్లూరులో సామూహిక అత్యాచారం, ఏలూరులో యాసిడ్ దాడి, పులివెందుల్లో దళితుడి హత్య, ప్రకాశం జిల్లాలో దళిత మహిళ హనుమాయమ్మను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపేసారు. మాస్కులు అడిగిన పాపానికి సీనియర్ డాక్టర్, దళితుడైన సుధాకర్‌ను నడిరోడ్డుపై పెడరెక్కలు విరిచి, రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లి మనోవేధనతో చనిపోయేలా చేశారు.ఇసుక అక్రమాలను ప్రశ్నించిన వారిని కిరాతకంగా చంపేశారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్ అనే యువకుడిని పోలీస్ స్టేషన్లోనే గుండుకొట్టి అవమానించారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేశాడు.రాష్ట్రంలో మహిళలపై 52,587 నేరాలు జరిగాయి.మహిళల మిస్సింగ్ కేసులు 22,278, 9 మంది బాలికపై యాసిడ్ దాడి ఘటనలు 9 నమోదుకాగా, 32మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు జరిగాయి. ఓవైపు దిశ చట్టం అంటూ జగన్ గొప్పలు చెబుతుంటే, ఆ పార్టీ నేతలే వీడియో కాల్స్‌లో నగ్నవిన్యాసాలు చేస్తున్నారు. జడ్ ప్లస్ క్యాటగిరీ సెక్యూరిటీ కలిగిన మాజీ ముఖ్యమంత్రి ఇంటిపైకి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే, ప్రస్తుతం మంత్రి వందలాది మందితో దాడికి పాల్పడ్డారు.యువగళం పాదయాత్రలో నారా లోకేశ్‌ను అడ్డుకున్నారు. వాహనాలను సీజ్ చేశారు. చివరికి స్టూల్ కూడా వాడడానికి వీల్లేదంటూ ఆరు సార్లు స్టూల్ స్వాధీనం చేసుకున్నారు.లోకేష్ గారిపై అక్రమంగా 20 కేసులు నమోదు చేశారు.నాలుగేళు

_గా రాష్ట్రంలో జరిగిన ఘోరాలు,నేరాలు రాస్తే ఒక పుస్తకం అవుతుంది, రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు,రూల్ ఆఫ్ లా లేదు అనడానికి ఇంత కన్నా ఏం నిదర్శనం కావాలి. ప్రజలు నమ్మి అధికారం ఇస్తే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో తాలిబన్ల రాజ్యం తెచ్చారు. రాష్ట్రం లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి అనడానికి రాష్ట్రంలో నిత్యం జరుగుతున్న సంఘటనలే నిదర్శనం. విషంలో పుట్టిన పురుగుకి విషమే ఆహారం అయినట్లు అరాచకులకు అధికారం ఇస్తే అరాచకంతోనే రాజ్యమేలు తున్నారు. తాము అధికారంలో వున్నాం ఏదైనా చెయ్య వచ్చు అనుకొంటున్నారు వైసీపీ నాయకులు. జగన్ పాలనలో ఐపీఎస్ లు,వైపిఎస్ లు గా మారిపోయారు. ఏపి పోలీసులు విధానం ఎమెర్జెన్సీ ని తలపిస్తోందని, ఆ మధ్య బీహార్ కన్నా ఏపీ లోనే అక్రమ నిర్బంధం ఎక్కువగా ఉందని,పోలీసులు చట్ట నిబంధనలు ఏ మాత్రం పాటించడం లేదని హైకోర్టు కూడా అక్షింతలు వేసింది. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు అధికార పక్షానికి సాగిల పడి వ్యవస్థ పరువుతీస్తున్నారు.పోలీసు అధికారులు అధికార పార్టీ నాయకుల ఆదేశాలను గుడ్డిగా అచరించే విధానానికి స్వస్తి చెప్పండి.పోస్టుల కోసం నెలబారుగా వ్యవహరించి అత్యున్నత పోలీసు వ్యవస్థకు తలవంపులు తేవడం మానుకొండి.ముఖ్యమంత్రి మెప్పుకోసం ప్రజాస్వామ్యాన్నికాలరాయకండి. ప్రజలకు,ప్రతిపక్షాలకు రక్షణ కల్పించడంలో పోలీసులదే కీలక పాత్ర,ప్రభుత్వాల చేతిలో పోలీసు వ్యవస్థ కీలు బొమ్మయితే ప్రతిపక్షానికి, ప్రజలకు దిక్కెవ్వరు? పోలీసులు ప్రజల మానప్రాణాలను, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను, సంస్థలను,ప్రతిపక్షాలను కాపాడాలి. అందరి పట్ల సమధర్మం పాటించి అందరిలో అభిమానాన్ని చూరగొనాలి. అరాచకం, హత్యలు, భూ కబ్జాలు, హత్యాచారాలు పై ఉక్కుపాదం మోపాలి. చట్ట బద్దంగా వ్యవహరించాలి. అప్పుడు మాత్రమే పోలీసులుపై గౌరవం పెరిగి ప్రజాస్వామ్య వ్యవస్థ తలెత్తుకొంటుంది. తమ తప్పులు ఎత్తి చూపే మీడియా ఉండకూడదు. తమను ప్రశ్నించే ప్రతిపక్షాలు ఉండ కూడదు అన్న విధంగా ఆంక్షలు విధించే పాపకార్యానికి పూనుకొన్నది జగన్ ప్రభుత్వం. ప్రజలు,ప్రజాస్వామ్య వాదులు ప్రభుత్వ అనాగరిక చర్యను తీవ్ర సమస్యగా గుర్తించి ఈ ధోరణి ని అడ్డుకోక పోతే ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టదు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్నఘోరాలకు, నేరాలకు, దాడులకు డీజీపీ, పోలీసు వ్యవస్థ, జగన్మోహన్ రెడ్డి ఏం సమాధానం చెప్తారు? రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగున్నాయని డిజిపి చెప్పడం హాస్యాస్పదం.

## మినీ మ్యానిఫెస్టోలో అంశాలను ప్రజలకు వివరించిన ఇంటూరి



టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలు పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, పేదల్ని ధనికుల్ని చేయడమే టీడీపీ లక్ష్యమని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. సోమవారం గుడ్లూరు ఎస్సీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. టీడీపీ మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, 6 నెలలుగా నీటి సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజీ సమస్య, అర్హులకు పథకాలు అందకపోవడం, భారీగా వస్తున్న విద్యుత్ బిల్లులు వంటి అంశాలపై కాలనీ వాసులు నాగేశ్వరరావు దృష్టి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. ప్రకృతి సంపద కొల్లగొడుతూ.. ప్రజల్ని దోచుకుంటున్నారని అన్నారు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ.. చంద్రబాబు ముందుచూపుతో ఆలోచించడం వల్లే, నేడు ప్రతి గ్రామంలో అనేకమంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు తయారయ్యారని, రాబోయే ఎన్నికల్లో ఇక్కడ నాగేశ్వరరావును, రాష్ట్రంలో చంద్రబాబునాయుడును గెలిపిస్తే ప్రజల భవిష్యత్తుకు ఎలాంటి డోకా ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువనేతకు పలువురి వినతులు





**నారా లోకేష్‌ను కలిసిన ఓబులాయపల్లి గ్రామస్తులు**

వెంకటగిరి నియోజకవర్గం ఓబులాయపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.కండలేరు జలాశయం క్రింద సుమారు 19 గ్రామాలు ముంపుకు గురయ్యాయి.1985 నుండి 1989 వరకు నష్టపరిహారం కల్పించారు.1990-1993 సంవత్సరాల్లో ఇంటి నివేశన స్థలాలకు నష్టపరిహారం కల్పించారు.ముంపులో ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని జీఓ ఇచ్చారు.కానీ 10 కుటుంబాలకు కూడా ఉద్యోగాలు కల్పించలేదు.మీరు అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నాం.మా గ్రామంలో ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సివస్తోంది.మరికొంత మంది ప్రభుత్వ భూమిని చదును చేసుకుని వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నాం.ఈ భూములకు పట్టాలు ఇప్పించాలి.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టే సమయంలో నిర్వాసితులకు పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.అధికారంలోకి వచ్చాక కండలేరు జలాశయాన్ని భూములిచ్చిన రైతులు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలిచ్చాం.స్వయం ఉపాధి రుణాలు అందజేసి ఇక్కడ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా నివారిస్తాం.ఉద్యోగాల విషయంలో ప్రభుత్వ నిబంధనలు, గత ఉత్తర్వులకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం.

## పంగిలి గ్రామస్తులు

వెంకటగిరి నియోజకవర్గం పంగిలి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయి. డ్రైనేజీలు లేవు.కరెంటు ఛార్జీలు చాలా భారంగా ఉన్నాయి.నిత్యవసరాలు, ఆర్టీసీ, గ్యాస్ ధరలతో సతమతమవుతున్నాం.వైసీపీ ఎన్నికల ముందు మా గ్రామానికి ఇచ్చిన హామీలు విస్మరించింది.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి పాలన గ్రామాలకు శాపంగా మారింది. పన్నులు, ధరలు, ఛార్జీల భారంతో సామాన్యుల నడ్డివిరుస్తున్నారు. పేదవాళ్లను మరింత పేదవాళ్లుగా చేసేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి.పంచాయతీ నిధులు రూ.8,600కోట్లను దారిమళ్లించి పంచాయతీలను నిర్వీర్యం చేశారు.టీడీపీ హయాంలో గ్రామాల్లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 30లక్షల ఎల్.ఈ.డీ వీధి దీపాలు ఏర్పాటు చేశాం.మేం అధికారంలోకి వచ్చాక పన్నులను తగ్గించి పెట్రోల్,డీజిల్, నిత్యావసరాల ధరలు తగ్గిస్తాం.పన్నుల విధానాన్ని ప్రక్షాళన చేసి ప్రజలకు ఉపశమనం కలిగిస్తాం.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

## ఏపూరు గ్రామస్తులు

వెంకటగిరి నియోజకవర్గం ఏపూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.తెలుగుగంగ కాలువ మా గ్రామం దిగువ ప్రాంతం నుండి వెళుతోంది.ఈ కాలువ పనులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది.కాలువ ఆధునీకరణ పనులు, అభివృద్ధి చర్యలు ఏమీ తీసుకోవడం లేదు.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

ముఖ్యమంత్రి జగన్ కు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రాజెక్టులను పూర్తిచేయడంపై శ్రద్ధలేదు.గత టీడీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై రూ.68,294 కోట్లు ఖర్చుచేస్తే, వైసిపి సర్కారు నాలుగేళ్లలో ప్రాజెక్టులపై వెచ్చించింది కేవలం రూ.25,165 కోట్లు మాత్రమే.మళ్లీ మేం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి, కాల్వల ఆధునీకరణ పనులు పూర్తిచేస్తాం.

## గుండవోలు గ్రామస్తులు

వెంకటగిరి నియోజకవర్గం గుండవోలు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం కండలేరు జలాశయం క్రింద ముంపుకు గురైన సమయంలో ఇంటికొక ఉద్యోగం ఇస్తామని పాలకులు చెప్పారు.నేటికి మా గ్రామంలో కేవలం నలుగురికే ఉద్యోగాలిచ్చారు.పునరావాస కేంద్రంలో ఇళ్లు, మౌలిక సదుపాయాలు లేవు.ముఖ్యంగా తాగునీరు, పాఠశాల, దేవాలయం, నిత్యావసరాలు ఏర్పాటు చేయాలి. పునరావాస కేంద్రం సమీపంలో సర్వే నంబర్ 334లో 250ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది.ఈ భూమిని స్థలం లేని పేదలకు పంపిణీ చేయాలి.ముంపుకు గురైన డీకేటీ భూముల్లో 100ఎకరాలకు నేటికీ నష్టపరిహారం చెల్లించ లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

నారా లోకేష్ స్పందిస్తూ...

కండలేరు జలాశయం నిర్వాసితుల సమస్యలు ఇప్పటికీ పరిష్కరించకపోవడం దురదృష్టకరం.అధికారంలోకి వచ్చాక పునరావాస కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.భూమిలేని పేదలకు ఖాళీగా ఉన్న భూమిని కేటాయిస్తాం.పెండింగ్ పరిహారాన్ని వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటాం.ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం ఉత్తర్వులు, నిబంధనలకు లోబడి చర్యలు తీసుకుంటాం.











చైతన్యరథం

### ఈ సారి విజయం మనదే

# చంద్రబాబు సీఎం కావటం ఖాయం

**- టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

ఎన్నికలు ఎప్పుడు జరిగినా టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ఖాయమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశ చరిత్రలో రాష్ట్రంలోని మొత్తం 5 కోట్ల మంది ప్రజలూ అసహ్యించుకుంటున్న ముఖ్యమంత్రి ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన శని ఎప్పుడు విరగడ అవుతుందా అని ప్రజలందరూ ఎదురుచూస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలూ జగన్ రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయి దాదాపుగా 4 ఏళ్లు దాటి పోయింది. మళ్లీ ఎన్నికలకు ఏడాది కాలం మాత్రమే ఉంది. ఈ 4 ఏళ్లల్లో మన పార్టీ, నాయకులు, కార్యకర్తలను జగన్ రెడ్డి ఎన్ని ఇబ్బందులు పెట్టారో అందరికీ తెలుసు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేసినా, తప్పుడు కేసులు పెట్టినా దేనికి వెనకడుగు వేయలేదు. అందరూ కలిపి ఈ ఏడాది కాలం



పాటు నిరంతరం ప్రజలను చైతన్యపరిచి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకువెళ్లాలన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. ప్రతి రోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట ఏదో ఒక అలజడి జరుగుతూనే ఉంది. మనం ప్రజల్లోకి వెళ్లేందుకు భవిష్యత్ గ్యారెంటీ మ్యానిఫెస్టో అనే ఆయుధాన్ని చంద్రబాబు మనకు అందించారు. ప్రతి రీజన్ లో 25 నియోజకవర్గాలను ఒక నెల రోజుల పాటు బస్సు యాత్ర పెట్టాలని నిర్ణయించాం. ప్రతి జోన్ లో 30 మంది సీనియర్ నాయకులను ఎంపిక చేశాం. సంపద సృష్టించగలిగితే పథకాల అమలు పెద్ద సమస్య కాదు.

గతంలో 1995లో చంద్రబాబు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం దివాళా దిశగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగస్థులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. కాని ఆ రోజు అంది వచ్చిన ప్రతి ఒక్క దానిని రాష్ట్రంలో అమలు చేశారు. ఐటీకి పెద్ద పీట వేశారు. తిరిగి రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిచేలా చేశారు. తిరిగి 2014లో 16వేల కోట్ల లోటు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి బాట పట్టించిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కుతుంది. 2014-19 కాలం ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణయుగంగా నిలిచిపోయింది. మాయ మాటలతో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జగన్ రెడ్డి చేతగానితనంతో లూలూ మాల్ వైజాగ్ కు రావాల్సింది తమిళనాడుకు పోయింది. రాష్ట్రంలోని పంచభూతాలను దోచుకుంటున్నారు. అప్పులు చేసి పన్నులు వేసి ముప్పు తిప్పలు పెడుతున్నారు. జగన్ రెడ్డి చేతగానితనంతో రాష్ట్రంలో ఆదాయం పడిపోయింది. మన కంటే ఆదాయం తక్కువ ఉన్న రాష్ట్రాలు ఆదాయాన్ని పెంచుకుంటుంటే మన రాష్ట్రం మాత్రం ఆ దిశగా అడుగులు వేయలేకపోతోంది. సృష్టించిన సంపదను ప్రతి ఒక్క పేదవాడికి పంచే సత్తా ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనని అచ్చెన్నాయుడు అన్నారు.

### సింగపూర్ టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో

# ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



**ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ నేతలు పయ్యావుల కేశవ్, మంతెన రామరాజు, యల్లా సాయిబాబా**

సింగపూర్‌లో తెలుగుదేశం ఫోరం సింగపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, 20 సూత్రాల అమలు కమిటీ మాజీ ఛైర్మన్ శేష సాయిబాబా తదితరులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా పయ్యావుల మాట్లాడుతూ... ఎన్టీఆర్ లాంటి మహామనిషి మరొకరు ఉండరని, ఆయనకు సాటి మరొకరు లేరన్నారు. ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచియాని, అనేక సంస్కరణలు చేపట్టి తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి



చాటిచెప్పారని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపులో ఎన్ ఆర్ ఐ సభ్యులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు... ఒక శక్తి అని టీడీపీ ఎమ్మెల్యే మంతెన రామరాజు వ్యాఖ్యానించారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా ప్రజల్లో నిలిచిపోతుందని, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఎన్ ఆర్ ఐలతో కలిసి పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలుగువారి ఆరాధ్యదైవంగా, రాజకీయాల్లోకి నూతన ఒరవడి సృష్టించిన నాయకుడు ఎన్టీఆర్ అని సాయిబాబా పేర్కొన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పార్టీ స్థాపించిన అనంతరమే పేదలకు మరింత స్వేచ్ఛ లభించినట్లైయిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, రాబోయే ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పేందుకు ఎన్ ఆర్ ఐల సహకారం అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ ఆర్ ఐ టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రకు శ్రీకారం

**- 20న జోన్-2 యాత్ర క్రొవ్విడి నుండి ప్రారంభం**

ఏలూరు: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్రకు శ్రీకారం చుట్టారు. ఇటీవల టీడిపి మహానాడులో ఆరు పథకాలతో మినీ మేనిఫెస్టోను ప్రకటించిన సంగతి తెలిసిందే. మహిళల కోసం 'మహాశక్తి', యువతకు 'యువగళం', రైతుల కోసం 'అన్నదాత', ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు, బిసిల రక్షణకు- సాధికారతకు ప్రత్యేక చట్టం, పూర్ టు రిచ్ పథకాలను చంద్రబాబు ప్రకటించడంపై విశేష స్పందన లభిస్తోంది. ఈ పథకాలను మరింతగా ప్రజలలోకి తీసుకువెళ్ళేందుకు ఐదు జోన్లకు ఐదు బస్సులను చైతన్యరథాలుగా సిద్ధం చేశారు. ఈ చైతన్య రథాలను టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సోమవారం నాడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. పూర్వపు ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించిన జోన్-2 బస్సు మంగళగిరి నుండి సోమవారం సాయంత్రం ఉంగుటూరు చేరుకుంది. జోన్-2 చైతన్య రథయాత్ర 20వ తేదీ మంగళవారం ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలం క్రొవ్విడి గ్రామం నుండి ప్రారంభమవుతుంది. టిడిపి జోన్-2 కోఆర్డినేటర్, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, పితాని సత్యనారాయణ, ఆయా జిల్లాల అధ్యక్షులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జులు పాల్గొనే ఈ బస్సు యాత్ర జోన్-2 పరిధిలో జూన్20 నుండి జూలై 18 వరకూ 26 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నిర్వహిస్తున్నట్లు జోన్-2 టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు తెలిపారు.



ఏలూరు జిల్లాలో 20వ తేదీన ఉంగుటూరు, 21న ఏలూరు, 22న దెందులూరు, 23న నూజివీడు, 24న పోలవరం నియోజకవర్గాలలో నిర్వహిస్తారు. 26వ తేదీన చైతన్య రథయాత్ర తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం చేరుకుంటుంది. 27వ తేదీన నిడదవోలు, 28న రాజమండ్రి రూరల్, 29న రాజమండ్రి సిటీ, 30న అనపర్తి నియోజకవర్గాలలో యాత్ర నిర్వహిస్తారు. 2వ తేదీన కాకినాడ జిల్లాలో చైతన్య రథయాత్ర జగ్గంపేట నియోజకవర్గం చేరుకుంటుంది. 3వ తేదీన పిఠాపురం, 4వ తేదీన తుని, 5వ తేదీన ప్రత్తిపాడు, 6వ తేదీన పెద్దాపురం, 7వ తేదీన కాకినాడ సిటీలో బస్సుయాత్ర నిర్వహిస్తారు. 9వ తేదీన అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలోకి చైతన్య రథయాత్ర చేరుతుంది. 10వ తేదీన ముమ్మిడివరం, 11న అమలాపురం, 12న పి.గన్నవరం, 13న రాజోలు నియోజకవర్గాలలో బస్సుయాత్ర నిర్వహిస్తారు. 14వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం చేరుకుంటుంది. 15న పాలకొల్లు, 16న భీమవరం, 17న ఆచంట చైతన్య రథయాత్ర నిర్వహిస్తారు. 18న తాడేపల్లిగూడెంలో ఈ యాత్ర ముగుస్తుంది.



## టిడిపి గెలుపుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

**- టిడిపి సీనియర్ నేత కుందుల**

నిడదవోలు, జూన్19: తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని నిడదవోలు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి అడుగంటిపోయిందని, సంక్షేమం సంక్షోభంలో పడిందని ఆయన విమర్శించారు. రాష్ట్రం బాగుండాలంటే టిడిపిని గెలిపించుకోవాలని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన కోరారు. సోమవారం నాడు నిడదవోలు పట్టణం 11వ వార్డులో కుందుల సత్యనారాయణ టిడిపి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు.

టిడిపి మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరిస్తూ కుందుల విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నిడదవోలు పట్టణ తెలుగుదేశం మాజీ అధ్యక్షులు గూడపాటి వెంకట్రావు, వడ్డీల ప్రెసిడెంట్ రావి సత్యనారాయణ, మాజీ ప్రెసిడెంట్ రాలి రామ సత్యనారాయణ, తిరుమళ్ళ శ్రీనివాస్, వేట్ల గురుప్రసాద్, రాజా శ్రీనివాస్, తాతా నరేంద్ర, కృవిడి సూర్యనారాయణ, మేకా దుర్గాప్రసాద్, మిద్దె శ్రీనివాస్, బండి అన్నవరం, జుత్తిగ పోసిబాబు, ఇల్లే రాజా, ఉల్లూరు సూరిబాబు (తెలుగుదేశం ప్రెసిడెంట్), నానాపురపు మార్కండేయులు, ఆవిడ శ్రీనివాస్, వెల్దుర్తి సింహాద్రి, వెల్దుర్తి శ్రీనివాస్, అయినవిల్లి సత్తిబాబు, మీసాల వెంకటేశ్వరరావు, ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు, ప్రత్తిపాటి సూర్యచంద్రరావు, పలువురు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.



మంగళగిరి నుండి ఉంగుటూరు బయలుదేరిన చైతన్య రథం వెంట టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మంత్రులు కెఎస్ జవహర్, గొల్లపల్లి సూర్యారావు, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు యర్రా వేణుగోపాలరాయుడు, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు.

## స్మార్ట్ మీటర్ల టెండర్ల వివరాలడిగితే ఇవ్వరా: సోమిరెడ్డి



వ్యవసాయ, గృహ విద్యుత్ స్మార్ట్ మీటర్ల టెండర్లకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద కోరి రెండు నెలలు దాటినా విద్యుత్ సంస్థలనుండి స్పందన లేదని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఒక్క ఈపీడీసీఎల్ సీఎండీ మాత్రమే కొంత సమాచారమిచ్చారన్నారు. అసలు కుంభకోణానికి కేంద్ర బిందువైన ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్ సీఎండీల నుంచి సమాచారమే లేదన్నారు. నేనేమైనా వారి తాతల సొత్తు వివరాలు అడిగానా.. రూ.17 వేల కోట్లకు సంబంధించిన పబ్లిక్ డీల్ వివరాలు అడిగితే ఎందుకు ఇవ్వరు.. భారీ స్కామ్ జరిగింది కాబట్టే ఆ వివరాలు దాచిపెడుతున్నారని సోమవారం ట్విట్టర్‌లో సోమిరెడ్డి ప్రశ్నించారు.

చైతన్యరథం

# రాష్ట్రంలో లోపించిన శాంతి భద్రతలు

## - అమర్నాథ్ హత్యపై భగ్గుమన్న టీడీపీ శ్రేణులు -



**- కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ, చింతలపూడి నియోజకవర్గ బీసీ సెల్ డిమాండ్ -**

పదో తరగతి బాలుడు అమర్‌నాథ్ దారుణహత్య పట్ల టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాచి. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం. ఉప్పాల వారిపాలెంలో ఉప్పాల అమర్నాథ్ గౌడ్ అనే పదవ తరగతి చదువుతున్న విద్యార్థిపై దాడి చేసి పెట్రోల్ పోసి తగలబెట్టడంపై రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ, చింతలపూడి నియోజకవర్గ బీసీ సెల్ ఆధ్వర్యంలో కామవరపుకోట చౌతన సెంటర్ కూడలి వద్ద నల్ల బాడ్జీలతో, ప్లకార్డులతో, రోడ్‌పై బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ ఉప్పాల అమర్నాథ్ గౌడ్ అనే పదో తరగతి చదువుతున్న విద్యార్థి తండ్రి లేని కుటుంబానికి మగదిక్కుగా ఉంటూ తన అక్కకి సహకారం అందిస్తూ చదువుకుంటున్నాడని, అక్క పై వెంకటేశ్వర రెడ్డి తన అనుచరులు కలిసి పలుమార్లు బాధిస్తుంటే తట్టుకోలేక రెండు మూడు పర్యాయాలు వారిని అడ్డుకొని గట్టిగా నిలదీసి ఈ విషయాన్ని గ్రామ పెద్దలు దృష్టికి. కుటుంబం దృష్టికి తీసుకువెళ్లి మాకు రక్షణ కల్పించమని అడిగినందుకు పగబట్టి మమ్మలను అడ్డుకున్నదే కాకుండా మా కుటుంబం దృష్టికి తీసుకెళ్తావా అని కోపంతో ట్యూషన్‌కి వెళ్లి వస్తున్న అమర్నాథ్ గౌడ్ ను దారి కాసి కాళ్లు చేతులు కట్టేసి పెట్రోల్ పోసి తగలబెట్టడం అనేది రాక్షస చర్య అని మండిపడ్డారు. ఈ చర్యను తెలుగుదేశం పార్టీ తరుపున ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. ఈ హత్యకు కారకులైన వెంకటేశ్వర రెడ్డి, అతని అనుచరులను తక్షణమే అరెస్ట్ చేసి చట్టప్రకారం శిక్షించాలని రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించిన సందర్భంగా వారికి పాలించే అర్హత,హక్కు లేదని ఈ ప్రభుత్వానికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలని కిలారు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. చింతలపూడి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జుజ్జూరి బాబ్జి మాట్లాడుతూ ఈ ఘటనను అందరూ ఖండిస్తున్నా ముఖ్యమంత్రి జగన్, గౌడ సామాజిక వర్గానికి చెందిన బీసీ మంత్రి జోగి రమేష్ స్పందించకపోవడం రాష్ట్రంలో రాక్షస పాలన కి నిదర్శనంగా చెప్పుకోవచ్చు అని అన్నారు.



### కర్నూల్ జిల్లా

కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ యందు ఇటీవల బాపట్ల జిల్లా చేరుకుపల్లిలో వైసీపీ కార్యకర్త చేతిలో దారుణ హత్యకు గురైన ఉప్పాల అమర్నాథ్ గౌడ్‌ను హత్య చేసిన వైసీపీ కార్యకర్తకు మరణ శిక్ష విధించాలని కోరుతూ.. తన ఆత్మకు శాంతికలగాలని, సోమప్ప సర్కిల్ యందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ అసలు రాష్ట్రమా.. రావణ కాష్టమా అని ప్రశ్నించారు. తన అక్కను వేధిస్తున్నారేమని అడగటమే ఆ చిన్నారి చేసిన పాపమా అని ప్రశ్నించారు. వైసిపి అరాచకశక్తుల దాష్టికానికి ఆ కుటుంబం అండను కోల్పోయిందన్నారు. అధికార వైసిపి పార్టీ అమర్నాథ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుని, ఆ చిన్నారిని అత్యంత పాశవికంగా పెట్రోల్ పోసి హత్య చేసిన నిందితునికి కఠిన శిక్ష విధించి భవిష్యత్తులో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడానికే భయపడే విధంగా చర్యలు తీసుకునేంత వరకు టీడీపీ తరపున పోరాడుతామని పేర్కొన్నారు.




### ఏలూరులో

కిడ్నాప్‌లు , హత్యలు, దోపిడీలు దౌర్జన్యాలతో రాష్ట్రం అతలాకుతలం అవుతున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీరో చక్రవర్తి మాదిరిగా స్పందించకపోవడం దారుణమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలులో ఉప్పాల అమర్నాథ్ అనే బాలుడిని పెట్రోల్ పోసి తగలపెట్టడాన్ని నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఉదయం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీ వర్గీయులపై విపరీతంగా దాడులు జరుగుతున్నాయని చెప్పడానికి ఉప్పాల అమర్నాథ్ పాశవిక హత్యే ఓ నిదర్శనమని బడేటి చంటి పేర్కొన్నారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులతో విరుచుకుపడటం తప్ప రాష్ట్రంలో పరిపాలన అన్నదే లేదని ఆయన ఆరోపించారు. వైసీపీ పాపాలకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.



### శ్రీ సత్య సాయి జిల్లా

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో సోమవారం టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అమర్నాథ్‌ని పెట్రోల్ పోసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ రాజోలులో అమర్నాథ్ హత్య ఘటనపై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అమర్నాథ్ కుటుంబానికి న్యాయం చేయాలని పెద్దట్టున ఆందోళన చేస్తామన్నారు.

### పశ్చిమ గోదావరి జిల్లా

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భీమవరం పట్టణం ప్రకాశం చౌక్ సెంటర్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రమణ్యరాజు ఆధ్వర్యంలో వైసిపి సైకోల హత్యలను ఖండిస్తూ టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ బాపట్లజిల్లా చేరుకుపల్లి



మండలంకు చెందిన పదవ తరగతి విద్యార్థి బీసీ కులానికి చెందిన అమర్నాథ్ గౌడ్ ను వైసీపీ కార్యకర్త వెంకటేశ్వరరెడ్డి అతని అనుచరులు గంజాయి మత్తులో అమానుషంగా హత్య చేయడాన్ని ఖండిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భీమవరం నియోజవర్గ టిడిపి ఆధ్వర్యంలో భీమవరం ప్రకాశంచౌక్ లో నిరసన తెలియజేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బలహీన వర్గాల మీద రోజు రోజుకు దాడులు పెరిగి పోతున్నాయని రాష్ట్రంలో శాంతభద్రతలు క్షీణించిపోయి ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా ఉంటే పోలీసులు అధికార పార్టీ నాయకుల సేవలో తరిస్తూ రాష్ట్రం ప్రశాంతంగా ఉందని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ తన అక్కను వేధించిన వారిని ప్రశ్నించడాని పదవ తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్‌ను వైసీపీ కార్యకర్త వెంకటేశ్వరరెడ్డి దారుణంగా హత్య చేస్తే వైసీపీ నాయకులు లక్ష రూపాయలు ఇచ్చి రాజీ చేయాలి అనుకోవడం వారి సైకో మనస్తత్వానికి నిదర్శనమని తెలిపారు. జిల్లా పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి మైలాబత్తుల ఐజాక్ బాబు చెల్లబోయిన సుబ్బారావు మాట్లాడుతూ వైసిపి నాయకుల అండ చూసుకొని ఏమి చేసిన పరవాలేదు అనే ధీమాతో కిందిస్థాయి వైసీపీ నాయకులు రెచ్చిపోతున్నారు. కృష్ణ బలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంట త్రిమూర్తులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తక్షణమే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




### ఎన్టీఆర్ జిల్లా

ఎన్టీఆర్ జిల్లా పశ్చిమ నియోజకవర్గం కేబీఎన్ కాలేజీ వద్ద తెలుగు యువత అధ్యక్షుడు మాధవ ఆధ్వర్యంలో రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం రాజోలు వద్ద బీసీ విద్యార్థి అమర్నాథ్ గౌడ్ పై వైసీపీ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ సోమవారం కళ్ళకు గంతలు కట్టుకొని విజయవాడ నడిరోడ్డు మీద నిరసన కార్యక్రమం నిర్వహించారు.




### గుంటూరు జిల్లా

వైసీపీ పాలనలో ప్రాణాలు తీయటం పరిపాటిగా మారిపోయిందని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ చెరుకుపల్లి పేర్కొన్నారు. మండలంలో అమర్‌నాథ్‌గౌడ్‌ను కిరాతకంగా హత్య చేయటం దారుణమని, నివాళులు అర్పిస్తూ అంబేద్కర్ సర్కిల్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన చేసిన టీడీపీ నాయకులు హత్యా ఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.

చైతన్యరథం

# విజయవాడ సెంట్రల్‌లో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

**- పాల్గొన్న తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమమహేశ్వరరావు -**



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో సోమవారం భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. సింగ్ నగర్ 24వ డివిజన్ శిఖామణి సెంటర్, బాబు జగజ్జీవన్ రావు విగ్రహం వద్ద నుంచి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమమహేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం బొండా ఉమ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల కష్టాలు అడిగి తెలుసుకుని మీ భవిష్యత్తు గ్యారంటీ అని తెలియజేసి, ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే "పూర్ టు రిచ్" నమ్మకం భరోసాను కల్పించే విధంగా వివరించారు. గత తెలుగుదేశం పార్టీ అధికారంలో నారా చంద్రబాబు ప్రజలకు అందించిన వృద్ధులకు పింఛన్‌లు, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాలు వంటివి అమలు చేసి సంక్షేమానికి ఆద్యుడయ్యాడు ఆ ఒరవడిని కొనసాగిస్తున్న తెలుగుదేశం ఇటీవలే రాజమహేంద్రవరం వేదికగా జరిగిన మహానాడు లో "పూర్ టు రిచ్"లో భాగంగా ఆరు సంక్షేమ పథకాలను చంద్రబాబు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీకి మాత్రమే సంపద పెంచడం ఎలాగో తెలుసు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'విజన్ 2020'తో సంపద సృష్టికి బీజం వేసింది చంద్రబాబు అని అదే స్ఫూర్తితో నేడు "పూర్ టు రిచ్" పథకం ద్వారా మన రాష్ట్రంలో సంపదను సృష్టించి దానిని పేదలకు పంపిణీ చేయాలనేదే చంద్రబాబు విజన్ అని తెలిపారు.

ఈ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉన్న జరిగిన అభివృద్ధి తప్ప ఈ వైసీపీ పాలనలో ఒక్క శాతం పనులు కూడా పూర్తి కాలేదని, అనేక సమస్యలు అలాగే నిలిచిపోయాయని పారిశుద్ధ్య పనులు చేయక డ్రైనేజీలు నిండిపోయి ఆ దుర్వాసనతో ఇంటిలోని ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, ఇప్పటి శాసనసభ్యులు మల్లాది విష్ణు ఏ ఒక్కరోజైనా ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి అండగా నిలబడి పనులు చేశారా అని ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రి భారత దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రిని తానేనన్న విషయం మర్చిపోయారు. ఏది



ఏమైనా పగసాధనలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంది అని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమాల బాట పట్టాలంటే "తెలుగుదేశం పార్టీ విజయం తథ్యం అని రబోయేది తప్పకుండా తెలుగుదేశం ప్రభుత్వం ఏ మీ భవిష్యత్తు కు తెలుగుదేశం పార్టీ గ్యారంటీ అని బొండా ఉమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు,పేరుపోగు వెంకటేశ్వర రావు, నందేటి ప్రేమ్, గడ్డం రాజు, గాజుల రవి,ఇత్తడి అశోక్,గుడ్డేటి మురళి,గాజుల రాజు, రమణ కుమారి, దాసరి జయరాజు, మోత్రపు బెనర్జీ, కుక్కల అజయ్, గజ్జ నాగమణి, కట్టవరపు చిన్న, కేశవరపు ఆశీర్వాదం, కత్తి జార్జి, కొడాలి మోషే, కాటూరి ప్రసాద్, శ్రీను, ప్రసన్న, తేజ, గురు అయ్య, ఏసేపు, ప్రేమ్ చంద్, కిరణ్, మౌనిక, లక్ష్మి, సరదా తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను ఓడించడం ద్వారానే రాష్ట్రంలో అక్రమాలు, అవినీతికి అడ్డుకట్ట

**- ఆంధ్రులారా ఆలోచించండి... వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించండి -**

**- గ్యారంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ -**



రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, అక్రమాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ పార్టీని ఓడించి టీడీపీని గెలిపించుకోవాలని విజయవాడ తూర్పు నియోజకవర్గ 11వ డివిజన్ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల వివరాలతో ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ. అనంతరం మొబైల్ అన్నా క్యాంటీన్ ద్వారా అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కంచకర్ల వరలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతికి అడ్డుకట్ట వేయాలంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్‌ను ఓడించి చంద్రబాబుని గెలిపించుకోవడం ఒక్కటే మార్గమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని అక్రమాలకు ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కారణమన్నారు. ఇటీవల రేపల్లెలో పది సంవత్సరాల బాలుడు తన అక్కను వేధించవద్దని చెప్పినందుకు బాలుడిపై యువకులు పెట్రోల్ పోసి నిప్పు అంటించారని, ఇలాంటి సంఘటనల గురించి విన్న తర్వాత గుండె తరుక్కుపోతుందన్నారు. ఇక ఆ బాలుడి తల్లిదండ్రుల మనోవేదనను మాటల్లో చెప్పలేమన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ చాలా బాగుందని డీజీపీ ప్రకటన చేసిన ఆరు గంటల వ్యవధిలోనే రేపల్లెలో ఈ సంఘటన జరిగిందన్నారు. దీన్ని బట్టి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉందో తెలుస్తోందన్నారు. ఇలాంటి సంఘటనలకు కారణం మత్తు పదార్థాలను అదుపు చేయలేని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డిదేనని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులకు అడ్డుకట్ట వేయలంటే జగన్మోహన్రెడ్డి పాలనకు ఫుల్స్టాప్ పెట్టాలన్నారు. ప్రజల ఆరోగ్యంతో పాటుగా రాష్ట్రాన్ని కాపాడుకుని అభివృద్ధి చేసుకోవాలంటే చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఆంధ్రులారా ఆలోచించండి.. మేలుకోండి... వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేయండి అంటూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కోనేరు రాజేష్, పామర్తి కిషోర్, దేవరపల్లి ఆంజనేయులు, కొనసాని నాగమణి, జాస్తి సురేష్, కలగర మాలతి, వల్లభనేని సుగుణ, దాసరి రాఘవేంద్ర, దాసరి సుబ్రమణ్యం, ఎం. సత్యవరప్రసాద్, ఫఠాన్ హయాతాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 350 రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న అన్న క్యాంటిన్



ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో 350 రోజులుగా నిర్విరామంగా అన్న క్యాంటీన్ కొనసాగుతోంది. ఈ అన్న క్యాంటిన్ టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఆశీస్సులతో నడుస్తున్న ఈ క్యాంటీన్‌లో సోమవారం జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు,ఆసుపత్రులకు వచ్చిన వారికి, కళాశాల విద్యార్థులకు, నిరు పేదలకు కలిపి మొత్తం 704 మంది కడుపు నిండా భోజనం వడ్డించారు. నందమూరి సుహాసిని యువసేన ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం సాయి ప్రసాద్, మేక వెంకటేశ్వర్లు, ఎలమంచిలి రాఘవ,మైనేని రాధాకృష్ణ, చావా నాగేశ్వరరావు, ములె కృష్ణారావు, హరి నాగ మల్లేశ్వర రావు, నరసింహారావు, నందమూరి సుహాసిని అక్క యువసేన హరి సురేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.

# కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకై తహశీల్దార్‌కి వినతి

**- టీడీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి -**



అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం గ్రామ పంచాయతీలోని జన చైతన్య నగర్ కాలనీ, పరిసర కాలనీ ఓటర్లకు పరిసర ప్రాంతాల్లో సమీపాన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని బుక్కరాయసముద్రం మండల తహశీల్దార్ రమాదేవికి టిడిపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ జనచైతన్య నగర్ కాలనీ, చుట్టుపక్కల కాలనీలలో ఓటర్లందరు దాదాపు రెండు కిలోమీటర్లు పైబడి దూర ప్రాంతంలో ఉన్న పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, వికలాంగులు పోలింగ్ రోజు ఓటు వేయుటకు పోలింగ్ కేంద్రంకు వెల్లుటకు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ఈ విషయమై పరిశీలించి చర్యలు తీసుకుంటామని నాయకులకు హామీ ఇచ్చారు.

# బీసీల ద్రోహి జగన్




జనాభాలో సగానికి పైగా ఉన్న బలహీన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. పార్టీకి వెన్ను దన్నుగా నిలిచే బీసీలను వెన్నుతట్టి ప్రోత్సహించింది. విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ ప్రాధాన్యం కల్పించి తోడుగా నడిచింది. బీసీ జనగణన చేయాలని, చట్ట సభల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికగా బడ్జెట్ కేటాయించాలని కేంద్రానికి పంపించింది. అలాంటి పరిస్థితుల నుండి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీల జీవితాలను ఛిన్నాభిన్నం చేశారు. టీడీపీ చేసిన తీర్మానాన్ని తుంగలో తొక్కి.. మరోసారి తీర్మానం పేరుతో బీసీలను మోసం చేశారు. సంక్షేమ పథకాలు రద్దు చేసి, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి, కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి బీసీలను దగా చేశారు.

- రూ.75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించిన బీసీల ద్రోహి జగన్ రెడ్డి.
- స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్, చంద్రన్న ఇచ్చిన రిజర్వేషన్లను 34% నుండి 24%కి కుదించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారు.
- బీసీల నుండి 8 వేల ఎకరాల అసైన్డ్ భూముల్ని బలవంతంగా లాక్కున్నారు.
- విదేశీ విద్య, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి విద్యా పథకాలు, ఆదరణ లాంటి ఆర్థికాభివృద్ధి పథకాలు సహా 30 బీసీ పథకాలు రద్దు చేశారు.

- 26 మంది బీసీల హత్య, 750 మందిపై తప్పుడు కేసులు, 2500 మందిపై దాడులకు పాల్పడ్డారు.
- 56 కార్పొరేషన్లు పెట్టినా రూపాయి కూడా ఖర్చు చేయకుండా కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు.
- 13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు నిలిపివేసిన బీసీ ద్రోహి జగన్ రెడ్డి.
- బీసీ పారిశ్రామిక వేత్త జింకా వెంకటనరసయ్యను హత్య చేసి, ఆయన బ్రైటీస్ గనిని దురాక్రమణ చేసిన తర్వాతే వై.ఎస్.కుటుంబ వైభోగం ప్రారంభమైంది.
- 16 యూనివర్శిటీ వైస్ ఛాన్సులర్లలో 10 మంది సీఎం సొంత సామాజిక వర్గం వారితో నింపుకున్నారు. చంద్రన్న ప్రభుత్వం 16లో 9 వైస్ ఛాన్సులర్లుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇవ్వడమైంది.
- ఏపీపీఎస్సీ, టీటీడీ, ఆర్టీసీ వంటి రాష్ట్ర స్థాయిలో ప్రముఖ సంస్థలకు ఛైర్మన్లుగా చంద్రన్న హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉంటే.. ఇప్పుడు అన్నింటినీ సొంత వారితో నింపుకున్నారు.
- కొద్ది మంది బీసీలకు పదవులిచ్చి వారికి వ్యక్తిగతంగా లబ్ది చేకూర్చి, బీసీ సామాజికవర్గాల్లోని సుమారు 2.41 కోట్ల మందిని నిలువు దోపిడీ చేస్తున్నారు. బీసీ సామాజిక వర్గాన్నంతా అణచివేస్తున్నారు.

**జగన్ రెడ్డి ఏలుబడిలో రాజ్యాధికారంలో తలకిందులైన సామాజిక న్యాయం**

| క్ర.సం | సంస్థ | మొత్తం సభ్యులు | రెడ్డి సీట్లు | శాతం | బీసీ సీట్లు | శాతం |
|---|---|---|---|---|---|---|
| 1 | నామినేటెడ్ పదవులు | 1082 | 671 | 62% | 5 | 0% |
| 2 | టీటీడీ | 36 | 11 | 31% | 3 | 8% |
| 3 | వైస్ ఛాన్సులర్స్ | 12 | 10 | 83% | 1 | 8% |
| 4 | సలహాదారులు | 55 | 27 | 49% | 4 | 7% |
| 5 | విప్ | 8 | 4 | 50% | 1 | 13% |
| 6 | ప్రభుత్వ న్యాయవాదులు | 30 | 16 | 53% | 5 | 17% |
| 7 | యూనివర్శిటీ ఈసీ మెంబర్స్ | 116 | 32 | 28% | 4 | 3% |
| 9 | యూనివర్శిటీ సెర్చ్ కమిటీ | 12 | 9 | 75% | 1 | 8% |
| 8 | గత ప్రభుత్వ పాలనపై విచారణ కమిటీ | 9 | 6 | 67% | 0 | 0% |
| 10 | వైద్యారోగ్యశాఖ సంస?రణల కమిటీ | 5 | 3 | 60% | 1 | 20% |
| 11 | ఉన్నత స్థాయి సంప్రదింపుల కమిటీ | 6 | 4 | 67% | 0 | 0% |
| 12 | వ్యవసాయ మిషన్ | 6 | 3 | 50% | 2 | 33% |
| 13 | ప్రైవేట్ యూనివర్శిటీ ప్రతిపాదన కమిటీ | 5 | 2 | 40% | 0 | 0% |

చైతన్యరథం

# ఏఎంసీ ఉద్యోగి షేక్ హూస్సేన్ భాషాది ముమ్మాటికీ హత్యే!

- అక్రమ రవాణాకు అడ్డుకోవడంతో లారీతో గుద్దించి చంపిన వైసీపీ నేత
- రాష్ట్రంలో అరగంటకో హత్య, గంటకో అఘాయిత్యం, 5 నిముషాలకో దాడి, దౌర్జన్యం జరుగుతుంటే పోలీసు వ్యవస్థ చురుగ్గా పని చేస్తున్నట్టా..
- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ



ఏపీలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీస్తే ప్రతిపక్షం, సామాన్య ప్రజలపై వైసీపీ నేతలు హత్యలు, దాడులు, అక్రమకేసులు, వేధింపులకు పాల్పడుతోంది. నాలుగేళ్లలో రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చేశారని వంశీకృష్ణ దుయ్యబట్టారు. తాజాగా చేబ్రోలు మండలం నారాకోడూరులో ఏఎంసీ ఉద్యోగి మృతి ఘటన హత్యోదంతమని, కానీ దానిని పోలీసులు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండ్రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మార్కెట్ యార్డు ఉద్యోగి షేక్ హూస్సేన్ భాషాది ముమ్మాటి హత్యేనన్నారు. హుస్సేన్ భాషా 25 ఏళ్లుగా మార్కెట్ యార్డులో విధులు నిర్వహిస్తున్నాడని, నారాకోడూరులో దాన్యం లోడుతో వెళ్తున్న లారీని ఆపి సెస్ వసూళ్ళ చేసే క్రమంలో భాషాను లారీతో గుద్ది చంపారని అన్నారు. ఈ సంఘట నకు కారణమైన ధాన్యం లోడు ఎవరిదని ప్రశ్నించారు. ఏఎంసీ ఉద్యోగిని లారీతో గుద్దించి చంపిన సంఘటనపై డీజీపీ సమాధానం చెప్పాలన్నారు. కేసును తప్పుదోవ పట్టించే విధంగా వ్యవ హరించిన పోలీసులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖ వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ భార్య, కుమారుడు, పర్సనల్ ఆడిటర్ కిడ్నాప్ వ్యవహారంలో పోలీసుల వైఖరి విస్తుగొలుపుతుందన్నారు. అధికార పార్టీ ఎంపీ కుటుంబ సభ్యుల్ని అరెస్టు చేశారంటే ఇక రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. రాష్ట్రంలో అరగంటకొక హత్య గంటకొక అఘాయిత్యం, 5 నిముషాలకొక దాడి, దౌర్జన్యం జరుగుతుంటే పోలీసు వ్యవస్థ చురుగ్గా పనిచేస్తున్నట్టా? అని నిలదీశారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఘటనలకు డీజీపీ ఏం సమాధానం చెప్తారు? తాడేపల్లిప్యాలెస్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ మాట్లాడి అబద్దాలకు కప్పిపుచ్చుకోవాలని చూస్తున్నారు. ఎక్కడ చూసినా గంజాయి బ్యాచ్‌లతో అఘాయుత్యాల, గంజాయి పట్టివేతలు రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోతుంటే డీజీపీ మాత్రం తగ్గిపోయాయి అనడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా పోలీస్ వ్యవస్థ రాష్ట్రంలో శాంతి భద్రతల పట్ల పట్ల నిర్లక్షాన్ని వదిలేసి చిత్తశుద్ధితో పనిచేయాలని కోరుకుంటున్నామన్నారు.

## గంజాయిని కట్టడి చేయలేకపోతే జగన్ దిగిపోవాలి

- డిమాండ్ చేసిన తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ





గంజాయిని కట్టడి చేసి మత్తులో జరుగుతున్న దాడులు హత్యలు, అఘాయిత్యాలకు తెర దించాలని, లేని పక్షంలో ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ డిమాండ్ చేశారు. బాపట్లలో పదవతరగతి విద్యార్థి అమర్నాథ్‌గౌడ్ హంతకులను కఠినంగా శిక్షించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆదివారం తాడేపల్లిలోని సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమం చేపట్టని తెలుగుయువత నేతల్ని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి మంగళగిరి స్టేషనుకు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న గంజాయి వినియోగాన్ని అరికట్టాలని కోరుతూ... గంజాయి అక్రమ రవాణాను నియంత్రించలేని ముఖ్యమంత్రి, డీజీపీ తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు. చెరుకుపల్లిలో గంజాయికి బానిసలైన అధికారపార్టీకి సంబందించిన వెంకటేశ్వరరెడ్డి అతని అనుచరులు పదోతరగతి విద్యార్థిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన అమానుష ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన హంతకులను వెంటనే ఉరితీయాలన్నారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలో తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీలో మంగళగిరి నియోజకవర్గ మరియు జిల్లా మరియు రాష్ట్ర తెలుగుయువత మరియు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

## 20వ రోజు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ సేవలు

చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని నిరుపేదలు, కూలీలకు అన్న క్యాంటీన్ వరంగా మారింది. క్యాంటీన్ ద్వారా రూ.2కే నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం చేసేందుకు దాతలు ముందుకొస్తున్నారు. 20వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా 500 మందికి భోజన వసతి కల్పించారు. అన్న క్యాంటీన్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. సోమవారం అన్న క్యాంటీన్ వద్ద దాసరి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ తుపాకుల అప్పారావు, 25వ వార్డు పార్టీ అధ్యక్షులు మిద్దెల పూర్ణాసింగ్, ముత్యాల శ్రీనివాసరావు, బోనం సుబ్బారావు,




బోనం శ్రీనివాసరావు, 20వ వార్డుకు చెందిన శ్రీనివాసరావు, 19వ వార్డుకు చెందిన బేరింగ్ నాగూర్, తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

## టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు గ్యారెంటీ

- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన టీడీపీ నేతలు



టీడీపీ మొదటి విడత మ్యానిఫెస్టో పేద, మధ్య తరగతి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, టీడీపీ ప్రకటించిన పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.1,22,000 లబ్ధి కలుగుతుందని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. సోమవారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో నిర్వహించిన భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... పెరిగిన విద్యుత్ ఛార్జీలు, నిత్యావసరాల ధరలు పెరుగుదలతో సామాన్యుడు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలపై పన్నుల భారం మోపడమే కాకుండా... ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ రాష్ట్రాన్ని సర్వనాశం చేశారని మండిపడ్డారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్ ప్రభుత్వంలో ఆడవారికి రక్షణ కరువైంది

- పాఠశాలలను, కాలేజీలను గంజాయి హబ్‌గా మార్చిన జగన్ ప్రభుత్వం
- గంజాయి మత్తులో ఆత్యాచారాలు మితిమీరుతున్న వైనం
- ఆడ బిడ్డలను పురిటిలోనే చంపుకునే స్థితికి మరలా తీసుకొచ్చిన జగన్



జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆడవారికి రక్షణ కరువైంది. దేవాలయం లాంటి పాఠశాలను ,కాలేజీలను గంజాయి హబ్‌గా జగన్‌రెడ్డి ప్రభుత్వం మార్చిందని మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయం నందు కృష్ణా జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు శ్రీమతి తలశిల స్వర్ణలత ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.
మచిలీపట్నం 13వ డివిజన్‌లో ఓ ప్రభుత్వ హాస్టల్ విద్యార్థినిపై లైంగిక దాడి సంఘటన గురించి వారు మాట్లాడుతూ.. గంజాయి విచ్చలవిడి అమ్మకాలతోనే రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దిగజారాయి. నేరగాడే పాలకుడైతే రాష్ట్రంలో నేరగాళ్లెంత రెచ్చిపోతారో, సైకోలెంత స్వైర విహారం చేస్తారో ఆంధ్రప్రదేశ్ లో నెలకొన్న పరిస్థితులే నిదర్శనం. ఈ గంజాయి మత్తులో మరి ముఖ్యంగా ఆడవారిపై హత్యాచారాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి .అందుకు ప్రత్యక్ష నిదర్శనం నిన్న మచిలీపట్నం 13వ డివిజన్‌లో ఓ ప్రభుత్వ హాస్టల్ విద్యార్థినిపై లైంగిక దాడి. ఎస్ఎన్ గొల్లపాలెంకు చెందిన ఆవుల సతీష్ అనే వ్యక్తి డిగ్రీ ఫస్టియర్ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడడం అమానుష చర్య .ఆవుల సతీష్ పై గతంలో గంజాయి కేసుకూడా ఉందని ఆమె అన్నారు.
అదేవిధంగా పూర్వంలో ఆడపిల్లను పెంచి పెళ్లి చేయలేక పురిటిలోనే చంపేసుకొనే వారని అదే దుస్థితి ఇప్పుడు రాష్ట్రంలో ఆడవారికి రక్షణ లేకపోవడం వలన మరల పురిటిలోనే చంపివేసుకొనే స్థితికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆమె అన్నారు. అదే విధంగా ప్రతిపక్షం వారిపై ఎప్పుడు నోరువేసుకొని పడిపోయే స్థానిక శాసన సభ్యుల ఈ విషయం గురించి ఇంత వరకు ఎందుకు స్పందించడంలేదని వారు ప్రశ్నించారు. తన ఇంటికి కూత వేటు దూరంలో ఈ సంఘటన జరిగిన ఇంత వరకు స్పందించకపోవడంతో ఉన్న ఆంతర్యం ఏమిటో అని వారు అన్నారు .అదే విధంగా మచిలీపట్టణంలో ఆడ వారిపై మరింత అఘాయిత్యాలు ఎక్కువ య్యాయి స్థానిక నేతలు చూస్తూ ఉరు కుంటున్నారే గాని తగిన చర్యలు తీసుకోవ డం లేదని మరి ముఖ్యంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ రాష్ట్రంలో ఆడవారిపై జరుగుతున్నా దాడు లపై ఎందుకు నోరు మెదపడం లేదో ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. అదే విధంగా రాష్ట్రంలో మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేసి మహిళలకు రక్షణ కల్పిం చాలని ఇంతటి ఘోరం చేసిన ఆవుల సతీష్ కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్ర మంలో జిల్లా మహిళా అధికార ప్రతినిధి పాలపర్తి పద్మజ ,అధికార ప్రతినిధి మైనేని ఇందిరా,నియోజకవర్గ అధ్యక్షు రాలు లంకిశెట్టి నీరజ, జిల్లా అధికార ప్రతినిధి మల్లంపాటి విజయ,లతీఫున్నీసా, వసంత కుమారి, భూపతి త్రిపుర,ముంతాజ్ బేగం, జొన్నలగడ్డ విజయలక్ష్మి,తదితర మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## అమర్నాథ్‌ను అత్యంత దారుణంగా హతమార్చడం ఘోరం




▼ మదనపల్లె నియోజకవర్గంలో నాదెండ్ల అరుణ్ తేజ ఆధ్వర్యంలో నిరసన

అక్కను కాపాడుకునేందుకు ప్రయత్నించిన బాలుడు అమర్నాథ్ గౌడ్‌ని జగన్ రెడ్డి గ్యాంగ్ పాము వెంకటేశ్వర రెడ్డి గంజాయి మత్తులో అత్యంత దారుణంగా హతమార్చాడని మదనపల్లె పట్టణం అంబేద్కర్ సర్కిల్ నందు మదనపల్లె నియోజకవర్గ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ అధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారి పాలేనికి చెందిన మీ వైసీపీ కార్యకర్త వెంకటేశ్వరరెడ్డి టెన్త్ క్లాస్ అబ్బాయి అమర్‌నాథ్‌ని అత్యంత దారుణంగా కొట్టి తగలబెట్టడం నేరం, తన అక్కని వేధిస్తున్న వైసీపీ కార్యకర్త వెంకటేశ్వరరెడ్డిని నిలదీయడమేనా బీసీ బాలుడు అమర్ నాథ్ చేసిన పాపం. దయచేసి వైసీపీ బుద్ధితో కాకుండా ఐపీఎస్ బుద్ధితో చూడండి. ఇన్ని దారుణాలు పాత బీహార్‌లోనూ జరిగి ఉండవు. జగన్ పాలనలో ఏపి క్రైం క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారిపోయిందని మదనపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లిమెంట్ ఉపాధ్యక్షుడు సుదర్శన్, మదనపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ, తంబాలపల్లి నియోజకర్గ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, మదనపల్లె నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ బవజన్, ప్రణయ్, గోవర్ధన్ రెడ్డి, శివ కృష్ణ, రఘు,మనోహర్, అనిల్, శీను, రాఘవ పాల్గొన్నారు.






కడప పార్లమెంట్, కమలాపురం నియోజకవర్గం... రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జి పుత్తా నరసింహా రెడ్డి కుమారుడు శ్రీ పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్న జన్మదినోత్సవం సందర్భంగా .. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ లు పెట్టి మొదటి బహుమతి రూ. 50,000 రెండవ బహుమతి రూ. 25,000 ప్రదానం చేశారు. అలాగే, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి అనేక మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, యువకులు రక్తదానం చేశారు.

## బీసీలపై దాడులు ఆపాలి

▼ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. మాధవ డిమాండ్



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ నాని సూచనల మేరకు ఎన్టీఆర్ జిల్లా పశ్చిమ నియోజకవర్గం కేబీఎస్ కాలేజీ వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం రాజోలు వద్ద బీసీ విద్యార్థి అమర్నాథ్ గౌడ్ పై వైసీపీ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ ఉదయం కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మాధవ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక బీసీ వర్గాలపై విపరీతంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న అమర్నాథ్ ఉదంతమే ఒక నిదర్శనం అనిఅన్నారు.
ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పైలా సతీష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వాడకం విపరీతంగా పెరిగిపోయి యువత పూర్తిగా వాటికి బానిసై ఆ మత్తులో ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితిలో ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తులో యువత దాడులకు పాల్పడుతుందని అన్నారు..
50వ డివిజన్ అధ్యక్షుడు కుప్పుల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అన్ని సామాజిక వర్గాలపై పార్టీ నాయకుల ద్వారా దాడులు చేయించడం అలవాటైపోయింది. ప్రశ్నించే వారు ఎవరైతే ఉన్నారో వారి గొంతు నొక్కే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ శివ 50వ డివిజన్ ప్రధాన కార్యదర్శి కాళ్ళ ఈశ్వరరావు, తెలుగు యువత ఉపాధ్యక్షులు, కోసూరినూకరాజు, దేవర కళ్యాణ్, తెలుగు అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్, బ్రహ్మారెడ్డి, రవికుమార్, నాగోతి పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో అమెరికాలో టీచర్ ఉద్యోగాలు

- మొదటి బ్యాచ్ ఉపాధ్యాయులను జాబ్ ఆఫర్ లెటర్స్ అందజేసిన చంద్రబాబు నాయుడు
- టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు : చంద్రబాబు హామీ



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలోని ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ పొంది అమెరికాలో ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన వారికి సోమవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో జాబ్ ఆఫర్ లెటర్స్‌ను చంద్రబాబు అందచేశారు. అమెరికాలో ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన నార్ల కరుణశ్రీ, నీలిమ వల్లాల, హర్షిత ప్రియదర్శిని, ప్రీతికమల్ భల్లా, షేక్ మీరావలీ, బొబ్బిలి వెంకట సత్యనారాయణ, స్టాన్లీ శాంసన్, రామరాజు, వారి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. వారితో పాటు జాబ్ ఓరియెంటెడ్ శిక్షణతో పాటు, ఉద్యోగాలను ఉచితంగా కల్పిస్తున్న డాక్టర్ వేమూరు రవికుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఇప్పటి నుంచే టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ పొంది భవిష్యత్తులో రాబోయే ఉద్యోగాలకు సిద్ధం కావాలని సూచించారు. వీరితో పాటు డిజిటల్ మార్కెటింగ్ లో శిక్షణ అనంతరం ఉద్యోగాలు పొందిన మరో నలుగురికి కూడ ఆఫర్ లెటర్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ వేమూరు రవికుమార్, టీడీపీ బ్రాహ్మణ సాధికారత స్టేట్ కో-ఆర్డినేటర్ కె బుచ్చిరాంప్రసాద్, టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ శిక్షకులు యామిని పెండ్యాల, భవానీ, భాను, అడ్మినిస్ట్రేషన్ విభాగం డీవీ రావు, హిమజ, సాయికృష్ణ, మరియు ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

# వైసీపీ నేతల భూకజ్జా

- తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్



నెల్లూరు రూరల్ నియోజకవర్గం అల్లిపురం గ్రామంలో వైసిపి నాయకుల రూరల్ మండలం తాసిల్దార్ భూ కబ్జా విషయంలో స్పందనలో జేసీ కూర్మానాధ్ అధికారిని కలిసిన నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబిర్ ఖాన్ మరియు అల్లిపురం నవలగుల్ గార్డెన్ స్థలం బాధితులతో కలవడం జరిగింది. ఈ విషయాలపై తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సాబిర్ ఖాన్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అల్లిపురం గ్రామంలో నవలకు తోట అనుకొని ఉన్న బీసీ యాదవ మరియు ముస్లిం మైనారిటీలకు సంబంధించిన స్థలంలో వైసీపీ నాయకులు మరియు రూరల్ మండల తాసిల్దార్ బీసీ యాదవులు మరియు ముస్లిం మైనార్టీల స్థలాలలో అక్రమంగా కబ్జాకు గురి కావడానికి రూరల్ మండలం తాసిల్దార్ పయత్నించడం దారుణం గతంలో 1972లో సర్వేనెంబర్ 245 మరియు 252 సంబంధించిన స్థలాలు రాజయ్య అనే వ్యక్తి దగ్గర వివిధ కుటుంబాలు విక్రయించడం జరిగిందన్నారు. ఇప్పుడు రూరల్ మండల తాసిల్దారు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై ఎటువంటి విచారణ చేపట్టకుండా ఆరు నెలల క్రితం ఇతరుల స్థలాలు 1బి అడంగల్‌లో చేర్చడం చాలా దారుణమైనటువంటి విషయం వీటన్నింటికి సంబంధించిన పత్రాలు మీకు సమర్పిస్తున్నాం.. అని తెలియజేశారు. ఈ యొక్క స్థలాలు భూకబ్జాలో రూరల్ మండల తాసిల్దారు పూర్తిగా అవినీతికి పాల్పడి అందులో భాగంగా సబ్ రిజిస్టర్ మరియు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కూడా పూర్తిగా ఈ భూకబ్జాలో భాగస్వాములై ఉన్నారని ఆయన అన్నారు. కావున జిల్లా జాయింట్ కలెక్టర్ ఈ యొక్క స్థలం విషయంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఏదైతే స్థానిక స్థలం యజమానులు బీసీలు, ముస్లింలకు తగు న్యాయం చేయాలని అలాగే ఈ భూకబ్జాలో అక్రమాలకు పాల్పడిన రూరల్ మండల తాసిల్దార్ మరియు సబ్ రిజిస్ట్రర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని ఆయన తెలిపారు. ఏదైతే 1972లో రిజిస్ట్రేషన్ చేపించుకున్నటువంటి భూమిపై ఆరు నెలల క్రితం రూరల్ తాసిల్దారు అప్పనంగా వైసిపి నాయకులైనటువంటి పరమేశ్వర్ రెడ్డి, కోడూరు కమలా కర్ రెడ్డి, తలపునేని నారాయణ, సుధారాదాపై రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కారణమైన రూరల్ తాసిల్దార్ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. వారం రోజు లోపల ఈ సమస్య పరిష్కారం కాకపోతే నవలాకులు గార్డెన్ అల్లిపురం గ్రామస్తులతో రూరల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన చేపడతామని సాబీర్ ఖాన్ హెచ్చరించారు.

# సీఎం జగన్ బాధ్యతారాహిత్యం వల్లే శాంతి భద్రతలు కరువు : డేగల ప్రభాకర్



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో నిర్వహించిన టీడీపీ నేతలు విస్తృత స్థాయి సమావేశంలో గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. రాబోయే ఎన్నికలకు టీడీపీ నాయకులు ప్రజలను సిద్ధం చేయాలని నాయకులకు చంద్రబాబు దిశ నిర్దేశం చేశారు. మహానాడు వేదిక ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్ళి వైసీపీ దుర్మార్గాలను ప్రజలకు తెలియజేయాలని చంద్రబాబు టీడీపీ నాయకుల ఆదేశించారు. విస్తృత స్థాయి సమావేశం అనంతరం డేగల ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ప్రజల మద్దతుతో ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని మహానాడు వేదిక ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. టిడిపి ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలను వివరించి ఓట్లు వేయించాలని చంద్రబాబు తెలిపారన్నారు. మినీ మేనిఫెస్టో ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థికగా ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర సంపద పెంచాలన్న, రాష్ట్ర ఖజానా నుంచి సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు పంచాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని డేగల ప్రభాకర్ తెలిపారు. అసమర్ధత సీఎం జగన్ రెడ్డి బాధ్యతరాహిత్యం వల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువై అరాచకం రాజ్యమేలుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన అంతానికి ప్రజలందరూ కలిసికట్టుగా వైసిపి ని ఇంటికి సాగనంపాలన్నారు.



చైతన్యరథం

# పొట్టిపాడు, జమ్మలమడుగు ఇసుకరీచులకు అనుమతులు ఆపాలి





- మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి

కొండాపురం మండలం పొట్టిపాడు వద్ద మరియు జమ్మలమడుగు అంబవరం గ్రామ సమీపంలో ఉన్న ఇసుక రీచ్‌లకు ఉన్న అనుమతులను వెంటనే నిలిపి వేయాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆయన ముద్దనూరు రోడ్డులోని పెన్నానది వంతెన పడమటి భాగాన ఇసుక రీచ్ కు కొత్తగా వేసిన రోడ్డు నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ పెన్నా నది గర్భకోశ వైసీపీ నాయకులకు వినపడ డం లేదన్నారు. అంబవరం నుంచి గొరిగనూరు వరకు పెన్నా నదిలో కరెంటు స్తంభం లోతు ఇసుకను త్రవ్వారన్నారు. గత ఐదు రోజుల నుండి సమీప బ్రిడ్జి నుంచి ఇసుక తోలేందుకు ప్రయత్నాలు చేశారన్నారు. గతంలో బ్రిడ్జి కుంగిపోవడానికి అధికారులు చెప్పిన కారణమేమంటే బ్రిడ్జికి అటువైపు ఇటువైపు ఇసుకను తోలడం వలన కృంగిపోవడం జరిగిందన్నారు. మరి ఇప్పుడు కొత్తగా బ్రిడ్జికి పై భాగంలో అనుమతులు ఇవ్వకుండానే రోడ్డు వేస్తా ఉంటే అధికారులు చూస్తూ నిద్రపోతు న్నారా అన్నారు. ఎమ్మెల్యే అనుచరులు ఈ ఇసుక తోలడానికి రోడ్డు వేస్తా ఉన్నా చూసి చూడనట్లు ఉండడం ఏమిటన్నారు ? ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ఆర్డీఓను పర్మిషన్ ఉందా అని అడిగితే లేదని కరాకండిగా చెబుతున్నారన్నారు. పెన్నా నదిలో తాగు మరియు సాగునీటికి మోటార్లు ఉన్నాయని నదిపై ఆధారపడిన గ్రామాలు ఉన్నాయన్నారు. విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తే ఆ గ్రామాల భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించారు. పట్టణంలో పట్టపగలే ఆర్డీఓ, డిఎస్పి, ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాల ముందు టిప్పర్లు వెళతా ఉంటే ఆపే అధికారే లేరన్నారు. కానీ రైతులు ఎద్దుల బండ్లతో ఇసుకను తరలిస్తే వాలంటీర్లు, సచివాలయ సిబ్బం ది, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ప్రశ్నల మీద ప్రశ్నలు వేసి ఇబ్బందులు పెడుతున్నార న్నారు. భవిష్యత్తులో స్టీల్ ప్లాంట్ కు ఇసుక అధికంగా అవసరమవి ఇప్పుడే ఆ ఇసుక అంతా తోలేస్తే స్టీల్ ప్లాంట్ పరిస్థితి ఏంటి అన్నారు. ఇప్పటికైనా అనుమతులు ఇవ్వకుండా ఆపాలన్నారు. అంతగా అవసరం ఉంటే గండికోట బ్యాక్ వాటర్ ను తగ్గించి అక్కడ ఇసుకను తలిస్తే నీటిమట్టం పెరిగే అవకాశం ఉంద న్నారు. ఎమ్మెల్యేకి వైసీపీ నాయకులు ఇసుకను తోలవద్దని చెప్పే పరిస్థితిలో లేరన్నారు. ఒక్కరోజు ఇసుక తోలడం ఆపేసినా ఎమ్మెల్యే కలెక్షన్ తగ్గుతుందని ఆయన తెలిపారు. పొట్టిపాడు గ్రామంలో వైసీపీ నాయకులే ఇసుక రీచ్ ఉండడం వలన దారి మొ త్తం దెబ్బతిని కనీసం అంబులెన్స్ కూడా పోవడానికి వీలు లేకుండా ఉందన్నారు. మరి రెండు రోజులకే ఇసుక తోలుతా ఉంటే ఆ వైసీపీ నాయకులు ఎందుకు మళ్ళీ నిలువ రించలేదన్నారు. లేదా వారికి వాటాలు ఏమైనా అందాయా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెన్నా నది బ్రిడ్జి పై భాగంలో అనుమ తులు ఇవ్వకుండా చూడాలన్నారు. అలాగే పొట్టిపాడు, అంబవరం ఇసుక రీచులను కూడా నిలిపివేయాలని కోరా రు. లేని పక్షంలో స్వాతంత్ర్య ఉద్యమ ంలో ఉప్పు సత్యాగ్రహం మాదిరి ఉద్య మంను ఇసుక సత్యాగ్రహంను ఈ 16 గ్రామాలలోని ప్రజలతో కలిపి జిల్లా వ్యాప్త ం ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొన్నతోట, అంబవరము, గూడెం చెరువు, అనంత గిరి, పాటి, బొమ్మేపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ లీగ్ -2 పోటీలు

- ▼ ఈ నెల 21 నుండి తాడేపల్లిలో పోటీలు
- ▼ విజేతలకు ప్రథమ బహుమతి రూ.50, ద్వితీయ 30, తృతీయ 20 వేల బహుమతి
- ▼ మంగళగిరి నియోజకవర్గ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే నారా లోకేష్ లక్ష్యం
- ▼ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య

తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 21వ తేదీ నుంచి మంగళగిరి వాలీబాల్ లీగ్-2 పేరుతో నిర్వహించే వాలీబాల్ పోటీల్లో 32 జట్లు పాల్గొనున్నాయి. వీటికి సంబంధించి తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో సోమవారం సాయంత్రం డ్రా తీశారు. పేర్లు నమోదు చేసుకున్న 32 జట్ల కెప్టెన్‌ల సమక్షంలో టీడీపీ నాయకులు డ్రా తీశారు. మొత్తం 5 దశలుగా మంగళగిరి వాలీబాల్ లీగ్ 2 పోటీలు జరుగనున్నాయి. అన్ని దశలకు ఆయా జట్ల కెప్టెన్‌ల మధ్య డ్రా తీశారు. పోటీపడనున్న అన్ని జట్లు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ నారా లోకేష్ సహకారంతో ఈనెల 21 నుండి 25 వరకు తాడేపల్లి పట్టణ బైపాస్ వెంబడి ఉన్న నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో మంగళగిరి వాలీబాల్ లీగ్ 2 (ఎంవీఎల్ - 2) పేరుతో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీలో విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ 50, ద్వితీయ బహుమతి కింద 30 వేలు, తృతీయ బహుమతి కింద 20 వేలు నగదు బహుకరించనున్నట్లు నందం అబద్దయ్య వివరించారు. మంగళగిరి నియోజకవర్గ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంగా నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి, తాడేపల్లిలో నారా లోకేష్ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో మంగళగిరి ప్రీమియర్ లీగ్ పేరుతో క్రికెట్ పోటీలను, మంగళగిరి వాలీబాల్ లీగ్ పేరిట వాలీబాల్ పోటీలను విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా టోర్నమెంట్లను నారా లోకేష్ సహకారంతో నిర్వహించడం జరుగుతుందని నందం అబద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు కేశంనేని శ్రీఅనిత, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి దర్శి హరికృష్ణ, నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షులు గుర్రముక్కు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు గుర్రముక్కు శివ రాజేష్ రెడ్డి, మంగళగిరి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్, మంగళగిరి మండల యువత అధ్యక్షులు ఈపూరి జయకృష్ణ, తాడేపల్లి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు జి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కాటం అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు ఉద్దంటి ధనుజ్ కుమార్, తాడేపల్లి పట్టణ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంభం సాయి చంద్, షేక్ అమీర్, తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# బీసీల్లో పుట్టిన చీడపురుగు జోగి రమేష్

- మంత్రి పదవి కోసం బీసీల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాడు
- కులాల కోసం పని చేస్తున్న కుల సంఘాల్ని అవమానిస్తారా
- అనగాని సత్యప్రసాద్‌ని విమర్శించేస్థాయి జోగికి లేదు
- వీరంకి వెంకట గురుమూర్తి



కులాలను తాకట్టు పెట్టేశారని, కుల సంఘాలు ఎందుకొచ్చాయంటూ.. బాపట్లలో బాలుడిపై పెట్రోల్ పోసి తగులబెట్టేసిన స్థలానికి వచ్చి మంత్రి జోగి రమేష్ అవాకులు చెవాకులు పేలుతున్నాడని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. 15 ఏళ్ల విద్యార్థిని కొంత మంది వైసీపీ గూండాలు, గంజాయి మద్యం మత్తులో పెట్రోల్ పోసి కాల్చేస్తే అక్కడ కులం చూసిన జోగి రమేష్ అసలు మనిషేనా? తండ్రి లేని విద్యార్థిని పెట్రోల్ పోసి అత్యంత కిరాతకంగా కాల్చి చంపేస్తే అక్కడ కులం గురించి మాట్లాడడానికి మంత్రి జోగి రమేష్ సిగ్గుపడాలి. కులాల ప్రస్తావన ఎందుకు అంటూ ప్రశ్నిస్తున్న జోగి రమేష్.. అసలు రాష్ట్రంలో కులాల్ని రెచ్చగొడుతున్న దెవరు? కులం పేరుతో రాజకీయం చేస్తున్నదెవరు? 26 మంది బీసీల్ని అత్యంత కిరాతకంగా గొంతులు కోసి, పొట్ట పేగులు బయటకొచ్చేలా చీల్చి చంపేస్తే నీవు, నీవు వెనకేసుకొస్తున్న జగన్‌రెడ్డి ఏం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ రౌడీ మూకలు నరికి చంపేస్తుంటే.. మానవత్వం చూపి ఖండించాల్సింది పోయి.. కులం గురించి మాట్లాడుతావా? మన కులాన్ని మనం కాపాడుకుందాం అంటున్న నీకు.. గౌడ వర్గీయులపై జరిగిన దాడులు, హత్యలు కనిపించడం లేదా? అక్కడ కులం కాపాడుకుందామని ఎందుకు అనలేదు? హత్యలు చేసే వారిని సమర్థించడమే నీ కుల రహిత పాలనా? హత్య చేసి, పదో పరకో డబ్బు చేతిలో పెట్టేస్తే ఆ కుటుంబాన్ని ఆదుకున్నట్లేనా? సంక్షేమ పథకాలకు కులం చూడలేదు అంటున్న మంత్రికి.. రైతు భరోసాను కాపు వర్గీయులకు దూరం చేయడం కనిపించ లేదా? అన్న క్యాంటీన్లు పెట్టి అన్నం పెట్టిన చంద్రబాబునాయకుడా.. అన్న క్యాంటీన్లు రద్దు చేసిన జగన్ రెడ్డి నాయకుడా? రైతులకు అండగా నిలిచిన చంద్రబాబు నాయకుడా.. రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే మూడో స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని రెండో స్థానంలో నిలిపిన జగన్‌రెడ్డి నాయకుడా? రాష్ట్రంలో కులాల కుంపట్లు పెడుతున్నదెవరో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని తెలుసుకో వాలి. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు రద్దు చేస్తే నోరెత్తవు. బీసీలపై దాడులు, హత్యలు, తప్పుడు కేసులతో వేధింపులకు దిగినప్పుడూ నోరెత్తవు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి బీసీలను వంచిస్తే నోరెత్తవు. కార్పొరేషన్లను నిర్వీ ర్యం చేస్తే నోరెత్తవు. కానీ, ఒక బాలుడిని హత్య చేసిన వారిని శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తే.. కులం, మతం అంటూ మాట్లాడడానికి జోగి రమేష్ సిగ్గుపడాలి. జోగి రమేష్ లాంటి సన్నాసులు తమ కులాన్ని, కుల గౌరవాన్ని జగన్ రెడ్డి లాంటి దుర్మార్గులకు తాకట్టు పెడుతుంటే.. కులాల కోసం నిశ్వార్థంగా పని చేసేది, కులం కోసం నిలబడేది కుల సంఘాలేనని తెలుసుకోవాలి. జగన్ రెడ్డి భజన చేయాలనిపిస్తే తాళాలు, డప్పు, డోలు తీసుకెళ్లి భజన చేసుకో. కానీ కుల సంఘాలను, కులాన్ని అవమానిస్తామంటే సహించేది లేదు. బీసీల ఉద్ధారకుల మంటూ హడావుడి చేసే పొరుగు రాష్ట్ర బీసీ నకిలీమేధావులైన ఆర్.కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్య.. అధికార పార్టీకి భజన చేసి పదవులు తీసుకోవడం కాదు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా నిన్నటి ఘటనపై ప్రభుత్వాన్ని నిలదీయండి. అలా కాకుండా భజన చేస్తూ కాలం నెట్టుకొస్తే.. బీసీలు చూస్తూ ఉండరని వీరంకి వెంకట గురుమూర్తి హెచ్చరించారు. ఈ సమా వేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ పాల్గొన్నారు.

# నేతల నేస్తం పథకంపై ప్రజా ప్రతినిధుల జోక్యం వద్దు

- అర్హులకు నేతన్న నేస్తం పథకం వర్తింపజేసి న్యాయం చేయండి
- నేతన్న నేస్తం పథకంపై చేనేతలలో నెలకొన్న అపోహలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పష్టత ఇవ్వడం హర్షదాయకం
- జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించిన తేదేపా చేనేత నాయకులు



ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ సూచన మేరకు ధర్మవరం పట్టణంలో గత వారం రోజులుగా నేతన్ననేస్తం పథకం కోసం అర్హత ఉన్న వారి యొక్క అప్లికేషన్లు వాలంటీర్లు తీసుకుంటుండగా,కొన్ని వార్డులలో గల వాలంటీర్లు అప్లికేషన్లపై అధికార పార్టీ కౌన్సిలర్ల సంతకంతో పాటు సీల్ కూడా ఉండాలని చెబుతున్నట్లు పరిటాలశ్రీరామ్ దృష్టికి చేనేత కార్మికులు తీసుకు వచ్చారు. తక్షణమే స్పందించిన పరిటాల శ్రీరామ్ స్థానికంగా ఉన్న చేనేత నాయకులతో మాట్లాడి వెంటనే ధర్మవరం ఆర్డీవో కి, మరియు ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇవ్వాలని స్థానిక చేనేత నాయకులను ఆదేశించారు. అనంతరం తెదేపా నాయ కులు మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబుకి నేతన్న నేస్తం పథకంపై చేనేతలకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేయ డం జరిగింది. పట్టణ సచివాలయల పరిధిలో ఉన్నటు వంటి కొందరు వాలంటీర్లు వైసీపీపై అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని అటువంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అంద జేయ డం జరిగింది. స్పందించిన కలెక్టర్ తక్షణమే మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి అటువంటి వారిపై చర్యలు తీసు కోవాలని ఆదేశించడం జరిగింది.

అనంతరం తెదేపా నాయకులతో కలెక్టర్ మాట్లాడుతూ నేతన్న నేస్తం పథ కంపై ఎవ్వరికి ఎటువంటి అపోహాలు అవసరంలేదని నేతన్న నేస్తం పథకానికి ప్రజా ప్రతినిధుల సంతకాలు అవసరం ఉండదని, చేనేతల ఇంటిలో మగ్గం ఉంటే నేతన్ననేస్తం పథకానికి అర్హులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టంగా తెలియజేయడం జరిగింది. తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబుకి తెదేపా చేనేత నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుద్యోగులకు జగన్ చేసిన మోసాన్ని ఎండగడతా

**- జోన్ -3 బస్సు యాత్రలో అవకాశం కల్పించడంపై హర్షం వ్యక్తం చేసిన తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ**

భవిష్యత్తుకు గ్యారెంటీ" బస్సు యాత్రలో జోన్ 3లోని ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాలలో తెలుగుయువత నుండి అవకాశం కల్పించి భాగస్వామ్యం చేసిన తెలుగుదేశం పార్టీకి, అధినేత నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని గుంటూరు తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యనించారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటు మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతుల్ని చేయడానికి కృషి చేస్తానని సాయికృష్ణ వెల్లడించారు. జోన్ 3కి సంబంధించిన 5 పార్లమెంట్లు రెండు ఉమ్మడి జిల్లాలు అయిన గుంటూరు, కృష్ణ జిల్లాలలో ముఖ్యనాయకులతో పాటు యువతకు ప్రాధాన్యత కల్పించడం సంతోషకరమన్నారు. ఎన్నికల ముందు వైసీపీ హామిలను ప్రజలకు చేసిన వంచనతో పాటు



యావత్ యువత విద్యార్థి లోకానికి నిరుద్యోగులకు చేసిన మోసాన్ని తెలియజేస్తానని తెలిపారు. యువగళం నిధిలో భాగంగా నిరుద్యోగభృతి రూ.3 వేలు, 20 లక్షల ఉద్యోగ కల్పన వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.

### ప్రధాని మోదీ పర్యటన కోసం

# ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతీయ సమాజం

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటన కోసం ఆ దేశంలోని భారతీయ సమాజం ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తోంది. మోదీ పర్యటన తరువాత అమెరికాలో తమకు మరింత ప్రాధాన్యత వస్తుందని ఆశిస్తున్నారు. భారతీయ-అమెరికన్ సమాజం అమెరికా రాజకీయాల్లో ప్రస్తుతం గుర్తించదగ్గ పాత్రనే పోషిస్తోంది. జో బిడెన్ పరిపాలన, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రాష్ట్ర పర్యటనతో సత్కరించడం, సన్నిహిత మిత్రుల కోసం ప్రత్యేకించబడింది. ఇది సంఘం యొక్క ప్రాముఖ్యతను మాత్రమే పెంచుతుంది.



ఆసియా అమెరికన్లలో, భారతీయ-అమెరికన్లు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఓటర్లు మరియు అత్యంత రాజకీయంగా క్రియాశీలకంగా ఉన్నారు. అమెరికన్ కమ్యూనిటీ సర్వే డేటా ప్రకారం, భారత సంతతికి చెందిన వారు అమెరికాలో కనీసం 41 లక్షల వరకూ ఉన్నారు. ఈ సంఖ్య ఆ దేశ జనాభాలో 1.3 శాతం. మెక్సికన్ అమెరికన్ల తర్వాత రెండవ అతిపెద్ద వలస సమూహంగా ఉన్నారు. ప్రధానమంత్రికి ఘనంగా స్వాగతం పలికేందుకు అభినందించేందుకు భారత సంతతి నాయకులు, ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రధానమంత్రి మోదీ గత అమెరికా పర్యటనల సందర్భంగా మాడిసన్ స్క్వేర్, హ్యూస్టన్‌లలో జరిగిన ప్రవాసుల సమావేశాలు భారీ స్థాయిలో జరిగాయి. అయితే ఈసారి సమయాభావం కారణంగా భారత కమ్యూనిటీ సభ్యులకు ప్రధానమంత్రితో గడిపేందుకు కేవలం గంట సమయం మాత్రమే దొరికింది. ఈ నెల 23న, తన పర్యటనలో తన అధికారిక కార్యక్రమాలను ముగించుకుని, ఈజిప్ట్‌కు వెళ్లే ముందు, ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని రీగన్ సెంటర్‌లో 1,000 మంది అమెరికన్ భారతీయులను ఉద్దేశించి, భారతదేశం మరియు దేశ వృద్ధిలో ప్రవాసుల పాత్రపై ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఇండియన్ అమెరికన్ కమ్యూనిటీ ఫౌండేషన్ ఛైర్మన్ భరత్ బరాయ్ మాట్లాడుతూ, ప్రధాని అమెరికా పర్యటన ముగించుకుని ఈజిప్ట్‌కు వెళ్లనున్నందున తమ సమావేశంలో ప్రసంగించడానికి కేవలం ఒక గంట సమయం మాత్రమే ఉంటుందని చెప్పారు. ప్రధాని మోడీ మమ్మల్ని కలవడానికి ఎల్లప్పుడూ ఎంతో సంతోషంగా, ఉత్సాహంతో ఎదురు చూస్తుంటారు. ఆయన ఎంతో బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ మమ్మల్ని పిలిపిస్తున్నారు. మేము విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, ప్రధానమంత్రిని సంప్రదించిన తర్వాత ఈ సమావేశంపై నిర్ణయం తీసుకున్నారు. వారు మాతో కొన్ని నిమిషాలు గడపడానికి అంగీకరించారు.

సిక్కు సంఘాలు, దావూదీ బోహ్రా కమ్యూనిటీ, మహారాష్ట్ర సంఘాలు, గుజరాతీ సమాజ్, వైద్యుల సంఘాలు, మోటల్ యజమానుల సంఘాలు, తెలుగు, తమిళ సంఘాలు, అనేక ఇతర సంఘాల నాయకులు ప్రధానమంత్రితో ఈ కార్యక్రమంలో భాగం కానున్నారు. ప్రఖ్యాత గాయని మేరీ మిల్‌బెన్ జాతీయ గీతాన్ని ఆలపించనుండగా, రియా పవార్ అమెరికా గీతాన్ని ఆలపించనున్నారు. వాస్తవానికి, చికాగోలో ప్రధానమంత్రికి ఆతిథ్యం ఇవ్వాలని భారతీయ-అమెరికన్ కమ్యూనిటీ గ్రూపులు ఆశించాయి. ఇప్పటికే మూడు స్టేడియాలను బుక్ చేసుకున్నాయి. కానీ, ప్రధాని పర్యటన రెండు రోజులు, ఆ తర్వాత వెంటనే ఈజిప్ట్ పర్యటన ఉన్నందున, చికాగో కార్యక్రమాలను రద్దు చేయవలసి వచ్చింది.

## రాజస్థాన్‌లో భారీ వర్షాలు

### ముంచెత్తుతున్న వరదలు



జైపూర్: రాజస్థాన్‌ను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. ముఖ్యంగా పాలి, జలోర్ జిల్లాల్లో నష్టం ఎక్కువగా ఉంది. వరదల్లో చిక్కుకున్న 30మందిని రక్షించామని. వర్షాలు తగ్గుముఖం పట్టక పోవడంతో అజ్మీర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి నీట మునిగిందని అధికా రులు సోమవారం తెలిపారు. ఈ నెల 15న పొరుగున ఉన్న గుజరాత్‌లో బిపార్జోయ్ తుఫాను కారణంగా పొరుగున ఉన్న రాజస్థాన్‌లో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నా యి. వాతావరణశాఖ అధికారులు తెలిపిన వివ రాల ప్రకారం బిపార్జోయ్ తుఫాను ప్రస్తుతం అల్ప పీడనంగా బలహీన పడి ఇప్పుడు మధ్య, పశ్చిమ ప్రాంతాల నుండి ఎడారి తూర్పు ప్రాంతాల వైపు కదులుతోంది. జలోర్, సిరోహి, బార్మర్ మరియు పాలి జిల్లాల్లో వరదలు ముంచె త్తుతున్నాయి. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి, చాలా ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి మరియు అనేక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధా లు తెగిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లోని పలు ఇళ్లలోకి నీరు చేరింది. ఆదివారం రాత్రి పాలి, జాలోర్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 30మందిని రక్షించినట్లు డిజాస్టర్ మేనేజ్‌మెంట్, రిలీఫ్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ పీసీ కిషన్ తెలిపారు. అజ్మీర్‌లోని జేఎల్ ఎన్ ఆస్పత్రిలో ఆదివారం మధ్యాహ్నం వర్షం నీరు చేరింది.

### చేతిలో 8 కోట్ల దోపిడీ సొమ్ము

# అయినా పండ్ల రసానికి కక్కుర్తి

#### పోలీసుల వలలో భార్యాభర్తలు



న్యూఢిల్లీ: అక్షరాలా ఎనిమిది కోట్ల రూపాయల దోచుకున్న ఒక జంట పండ్ల రసానికి కక్కుర్తి పడి పోలీసులకు చిక్కిన ఉదంతమిది. పంజాబ్ పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 10న సాయుధ దొంగలు పంజాబ్‌లోని లూథియానా నగరంలో ఒక నగదు నిర్వహణ సంస్థ కార్యాలయంలో సెక్యూరిటీ గార్డులపై దాడి చేసి 8 కోట్ల నగదును అపహ రించారు. ఈ దోపిడీకి భార్యాభర్తలు మన్‌దీప్ కౌర్, జస్విందర్ సింగ్ నాయకత్వం వహించారు. ఈ జంట నేపాల్‌కు పారిపోవాలని ప్లాన్ చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేయటంతో వారి నేపాల్ వెళ్లటం కుదరలేదు. వారు తర్వాత ఎటు పారిపోవాలో ప్లాన్ చేయడానికి ముందు హేమకుండ్ సాహిబ్, కేదార్‌నాథ్ మరియు హరిద్వార్‌లను సందర్శించాలని నిర్ణయించుకున్నారు. ముందుగా మన్‌దీప్ కౌర్, జస్విందర్ సింగ్ తమ దోపిడీ విజయవంతమైనందుకు దేవునికి కృతజ్ఞతలు చెప్పడానికి సిక్కుల పుణ్యక్షేత్రమైన ఉత్తరాఖండ్‌లోని హేమ్‌కుండ్ సాహిబ్‌కు తీర్థయాత్రకు వెళ్లారు. ఆ జంట హేమకుండ్ సాహిబ్‌లో ఉన్నారని తెలిసినప్పటికీ, భక్తుల రద్దీలో వారిని గుర్తించడం సవాలుగా మారింది. పైగా వారు ముఖాలకు రుమాలు చుట్టుకుని ఉన్నారు. దీంతో పోలీసులు ఒక ప్లాన్ వేశారు.అక్కడక్కడా ఉచిత పానీయాల శిబిరాలు ఏర్పాటు చేసి భక్తులకు పండ్ల రుచితో కూడిన పానీయం ప్యాకెట్లను అందజేశారు. తమ కోసం పోలీసులు పన్నిన ఉచ్చు గురిం చి తెలియక, దోపిడీ జంట ఆ శిబిరం వద్దకు వచ్చి, రెండు ప్యాకెట్లు తీసుకొని, వాటిని తాగేందుకు వారి ముఖాలకు ఉన్న రుమాలు మాస్కులు తీశేశారు. దీంతో పోలీసులు వారి ని గుర్తించారు. అయినా పోలీసులు తొందర పడకుండా దంపతులు తమ ప్రార్థనలు ముగించే వరకు వేచి ఉన్నారు. ప్రార్థనలు ముగించుకుని ఆలయం నుంచి బయటకు రాగా నే కొద్దిసేపు వెంబడించి ఇద్దరినీ పట్టుకున్నారు. దంపతుల నుంచి 21 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. తరువాత వారిచ్చిన సమాచారంతో 8 కోట్ల దోపిడీలో, దాదాపు? 6 కోట్ల మొత్తాన్ని పోలీసులు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో తొమ్మిది మంది నింది తులను అరెస్టు చేసినట్లు లూథియానా పోలీస్ కమిషనర్ మన్‌దీప్ సింగ్ సిద్ధూ చెప్పారు తెలిపారు. లూథియానా దోపిడీ సూత్రధారులను 100 గంటలలోపే అరెస్టు చేశామని పంజాబ్ పోలీస్ చీఫ్ గౌరవ్ యాదవ్ తెలిపారు. కోట్ల రూపాయల దోపిడీని ఛేదించడానికి పోలీసు బృందాలు వృత్తిపరమైన శాస్త్రీయ విధానాన్ని ఉపయోగించాయి అని ఆయన చెప్పారు.

## చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ భేటీ



బీజింగ్: చైనా అధికారులతో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ రెండు రోజులపాటు జరిపిన అత్యున్నత స్థాయి చర్చలను ముగించి సోమవారం దేశ రాజధాని బీజింగ్‌లో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. దాదాపు ఐదు సంవత్సరాలలో చైనాలో అమెరికా విదే శాంగ మంత్రి పర్యటన కావటంతో ప్రాధాన్యత సంతరిం చుకుంది. ఇది ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య తీవ్రంగా దెబ్బతిన్న సంబంధాల నేపథ్యం లో జరుగుతున్న పర్యటన కావటం గమనార్హం. ఈ పర్యటన వాషింగ్టన్ మరియు బీజింగ్ మధ్య సంబంధాల్లు మరింత స్థిరత్వాన్ని తీసుకువస్తుందని అమెరికా అధికారు లు భావిస్తున్నారు. బ్లింకెన్ ఇతర ఉన్నతాధి కారులతో రెండు రోజుల పాటు 10 గంటలకు పైగా చర్చలు జరిపిన తర్వాత అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ఈ సమావేశం జరిగిం ది. చైనా-యుఎస్ సంబంధాలు ఆరోగ్యకరమైన, స్థిరమైన దారికి తిరిగి రావడానికి కృషి జరగాలని ఈ సందర్భంగా ఆంటోనీ బ్లింకెన్ అన్నారు.


రేపటి ఈ రాష్ట్ర భవిష్యత్తుని,
వైసీపీ సైకోలు,
పెట్రోల్ పోసి తగలబెట్టారు..
ఈ ముఖ్యమంత్రి
సమాధానం?


TEAM YELLOW
క్రైమ్ కల్చర్ లో
ఆంధ్రప్రదేశ్
#RashtramaaRavanakaashtamaa